E-Paper.prajagonthukadigital.net

ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 139 (కాంప్లిమెంటరీ కాపీ) 22-3 - 2024 పేజీలు : 14

Digital Edition

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఈ పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో
అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని
నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

ఢిల్లీ సీఎం
కేజ్రీవాల్ అరెస్ట్

-సీఎం కేజ్రీవాల్ అరెస్టు..ఢిల్లీలో టెన్షన్ టెన్షన్

హైదరాబాద్ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకొంటున్నాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన ఈడీ అధికారులు.. ఆయన్ను అరెస్టు చేశారు. అంతకముందు ఆయన ఫోన్‌ను సీజ్ చేశారు. తొలుత దాదాపు 12 మంది అధికారులతో కూడిన ఈడీ బృందం ఆయనకు పదోసారి సమన్లు ఇచ్చేందుకు వెళ్లిన తర్వాత ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.

వివరాలు 2లో

కాంగ్రెస్ మూడో జాబితా విడుదల..
లిస్ట్‌లో కీలక వ్యక్తులు పేర్లు ..!

-కాంగ్రెస్ మూడో జాబితా. తెలంగాణలో ఐదుగురికి చోటు

వివరాలు 2లో


శ్రీ లక్ష్మీనృసింహ్మా స్వామి
బ్రహ్మోత్సవాలు
శ్రీ సుదర్శన క్రిష్ణ
ఫౌండేషన్ Regd. No: 372/2023
లక్ష్మీనృసింహా స్వామి సన్నిదిలో శ్రీ సుదర్శన క్రిష్ణ ఫాండేషన్
ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం మరియు
అన్నప్రసాద బోజన శాల ప్రారంబానికి విచ్చేయుచున్న
తేది: 21-03-2024 నుండి
25-03-2024 వరకు
కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ కసి రెడ్డి నారాయణ రెడ్డి గారు
మరియు భక్తులకు, నాయకులకు
స్వాగతం – సుస్వాగతం
శ్రీ గౌరవరం అరుణ - వెంకట్ రెడ్డి
శ్రీ సుదర్శన క్రిష్ణ పౌండేషన్ ఛైర్మన్
లక్ష్మీనృసింహా స్వామి దేవాలయం ఛైర్మన్
గ్రా॥ అప్పరెడ్డిపల్లి, మం॥ మాడ్గుల

కేజ్రీవాల్ నివాసంలో ఈడీ సోదాలు

కేజ్రీవాల్
నివాసంలో
ఈడీ సోదాలు

ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసు(%ణవశ్రీష్ట్రఱ వాఱనశీబతీ ాఝఱవ ఝంవ%)లో కీలక పరిణామాలు చోటుచేసుకొంటున్నాయి. ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ (%ూతీఙఱఅ ఖవయతీఱఝశ్రీ%) ఇంటికి ఈడీ(%జుఊ%) అధికారులు చేరుకున్నారు. దాదాపు 12 మంది అధికారులతో కూడిన ఈడీ(%జుఊ%) బృందం ఆయన ఇంట్లో సోదాలు జరుపుతున్నట్టు సమాచారం.

సీఎం నివాసం వద్ద సిబ్బంది ఆరా తీయగా.. సెర్చ్ వారెంట్‌తోనే వచ్చామని చెప్పినట్టు తెలుస్తోంది. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని ఇప్పటికే తొమ్మిది సార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. సీఎం ఇంటివద్ద భారీగా పోలీసులు మోహరించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు, మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఈరోజు ఊరట లభించలేదు. ఈ కేసులో ఆయనకు అరెస్టు నుంచి మినహాయింపు కల్పించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుతం ఈ కేసు పురోగతి దృష్ట్యా ఇందులో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పిన గంటల వ్యవధిలోనే ఈడీ అధికారులు ఆయన ఇంటికి చేరుకొని సోదాలు జరుపుతున్నట్టు వస్తోన్న వార్తలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి.



సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం

-గొల్ల కురుమ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రత్యేక ధన్యవాదాలు

-ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ యాదగిరిగుట్ట రూరల్ : హైదరాబాద్, గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కురుమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డికి రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి బీర్ల ఐలయ్య, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం వినతి పత్రం అందజేశారు.

మల్కాజిగిరి ప్రజల అభిమానం

నన్ను సీఎం పీఠం వరకు నడిపింది

-హైదరాబాద్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను నేతలకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. 'ప్రశ్నించే గొంతుకగా నన్ను నిలబెట్టి, గత పాలకుల ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాడే శక్తినిచ్చి, ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి నాంది పలికిన గడ్డ మల్కాజిగిరి, నాడు మల్కాజిగిరి ప్రజల అభిమానం నేడు నన్ను ముఖ్యమంత్రి పీఠం వరకు నడిపింది. నిన్నటి వరకు ప్రశ్నించా.. ఇక పై మీ కోసం పని చేస్తాను. ముఖ్యమంత్రిగా తెలంగాణ రుణం.. ఈ పదవి వరకు నడిపించిన మల్కాజిగిరి రుణం తీర్చుకుంటా' అని పేర్కొన్నారు.

సీఎం కేజ్రీవాల్ అరెస్టు..ఢిల్లీలో టెన్షన్ టెన్షన్

హైదరాబాద్ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకొంటున్నాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన ఈడీ అధికారులు.. ఆయన్ను అరెస్టు చేశారు. అంతకముందు ఆయన ఫోన్‌ను సీజ్ చేశారు. తొలుత దాదాపు 12 మంది అధికారులతో కూడిన ఈడీ బృందం ఆయనకు పదోసారి సమన్లు ఇచ్చేందుకు వెళ్లిన తర్వాత ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కేజ్రీవాల్‌ను దాదాపు రెండు గంటల పాటు విచారించి అదుపులోకి తీసుకున్నారు. 'పోలీసులు లోపలికి వెళ్లడం, ఎవరినీ లోపలికి అనుమతించకపోవడాన్ని బట్టి చూస్తుంటే.. సోదాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయాలని వారు ప్లాన్ చేసినట్లు అర్థమవుతోంది" అని ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ అన్నారు. అయితే, ప్రస్తుతం కేజ్రీవాల్‌ను విచారిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజా పరిణామాలతో సీఎం ఇంటివద్ద భారీగా పోలీసులు మోహరించడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. సీఎం నివాసానికి ఆప్ నేతలు, పెద్ద సంఖ్యలో ఆప్ కార్యకర్తలు తరలివస్తున్నారు

ఢిల్లీ సీఎం
కేజ్రీవాల్ అరెస్ట్

కాంగ్రెస్ మూడో జాబితా..తెలంగాణలో ఐదుగురికి చోటు



AICC PRESS RELEASE

LOK SABHA ELECTIONS - 2024

The Central Election Committee of the party has selected the following candidates for the ensuing elections to the Lok Sabha from the seats mentioned below:

Sl. No.	States	No & Names of Lok Sabha		Names of Candidates
1	Arunachal Pradesh	1	ARUNACHAL WEST	Nabam Tuki
2	Arunachal Pradesh	2	ARUNACHAL EAST	Bosiram Siram
3	Gujarat	3	PATAN	Chandanji Thakor
4	Gujarat	5	SABARKANTHA	Dr. Tushar Chaudhary
5	Gujarat	6	GANDHINAGAR	Ms. Sonal Patel
6	Gujarat	12	JAMNAGAR	J.P. Marvia
7	Gujarat	14	AMRELI	Ms Jennyben Thummar
8	Gujarat	16	ANAND	Amitbhai Chavda
9	Gujarat	17	KHEDA	Kalusinh Dabhi
10	Gujarat	18	PANCHMAHAL	Gulabsinh Chauhan
11	Gujarat	19	DAHOD - ST	Ms Prabhaben Taviyad
12	Gujarat	21	CHHOTA UDAIPUR - ST	Sukhrambhai Rathwa
13	Gujarat	24	SURAT	Nilesh Kumbani
14	Karnataka	1	CHIKKODI	Kum. Priyanka Jarakiholi
15	Karnataka	2	BELGAUM	Mrunal Ravindra Hebbalkar
16	Karnataka	3	BAGALKOT	Ms. Samyukta S Patil
17	Karnataka	5	GULBARGA - SC	Radhakrishna
18	Karnataka	6	RAICHUR - ST	G. Kumar Naik
19	Karnataka	7	BIDAR	Sagar Khandre
20	Karnataka	8	KOPPAL	K. Rajashekar Basavaraj Hitnal
21	Karnataka	11	DHARWAD	Vinod Asooti
22	Karnataka	12	UTTARA KANNADA	Dr. Anjali Nimbalkar
23	Karnataka	13	DAVANAGERE	Smt. Prabha Mallikarjun
24	Karnataka	15	UDUPI CHIKMAGALUR	Dr. Jayaprakash Hegde
25	Karnataka	17	DAKSHINA KANNADA	Padmaraj
26	Karnataka	18	CHITRADURGA - SC	B.N. Chandrappa
27	Karnataka	21	MYSORE	M. Lakshman
28	Karnataka	24	BANGALORE NORTH	Prof. M.V. Rajeev Gowda
29	Karnataka	25	BANGALORE CENTRAL	Mansoor Ali Khan
30	Karnataka	26	BANGALORE SOUTH	Ms. Sowmya Reddy
31	Maharashtra	1	NANDURBAR - ST	Adv. Gowaal K Padavi
32	Maharashtra	7	AMRAVATI - SC	Balwant Basawant Wankhede
33	Maharashtra	16	NANDED	Vasantrao Balwantrao Chavan
34	Maharashtra	34	PUNE	Ravindra Hemraj Dhangekar
35	Maharashtra	41	LATUR - SC	Dr. Shivajirao Kalge
36	Maharashtra	42	SOLAPUR - SC	Kum. Praniti Sushilkumar Shinde
37	Maharashtra	47	KOLHAPUR	Shahu Shahaji Chatrapati
38	Rajasthan	1	GANGANAGAR - SC	Kuldeep Indora
39	Rajasthan	5	SIKAR	*Left for CPI-M*
40	Rajasthan	7	JAIPUR	Sunil Sharma
41	Rajasthan	15	PALI	Ms. Sangeeta Beniwal
42	Rajasthan	17	BARMER	Umeda Ram Beniwal
43	Rajasthan	25	JHALAWAR-BARAN	Smt. Urmila Jain Bhaya
44	Telangana	2	PEDDAPALLE - SC	Gaddam Vamsi Krishna
45	Telangana	7	MALKAJGIRI	Smt. Sunitha Mahender Reddy
46	Telangana	8	SECUNDERABAD	Danam Nagender
47	Telangana	10	CHEVELLA	Dr. Gaddam Rajith Reddy
48	Telangana	12	NAGARKURNOOL - SC	Dr. Mallu Ravi
49	West Bengal	5	RAIGANJ	Ali Imran Ramz (Victor)
50	West Bengal	7	MALDAHA UTTAR	Mostaque Alam
51	West Bengal	8	MALDAHA DAKSHIN	Isha Khan Chowdhary
52	West Bengal	9	JANGIPUR	Md. Murtoja Hossain (Bokul)
53	West Bengal	10	BAHARAMPUR	Adhir Ranjan Choudhary
54	West Bengal	24	KOLKATA UTTAR	Pradip Bhattacharya
55	West Bengal	35	PURULIA	Nepal Mahato
56	West Bengal	42	BIRBHUM	Milton Rashid
57	Puducherry	1	PUDUCHERRY	Ve. Vaithilingam

AICC Parl. Board 1 21-03-2024 20:59

For favour of Publication.

24, Akbar Road

(K.C. VENUGOPAL)
General Secretary AICC
21st March, 2024

-హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికలకు 57 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ పార్టీ మూడో జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు దక్కింది. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, మల్కాజిగిరి %--% సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ %--% దానం నాగేందర్, చేవెళ్ల- రంజిత్ రెడ్డి, నాగర్‌కర్నూల్ %--% మల్లు రవిని అభ్యర్థులుగా ఖరారు చేసింది. అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలోని కొన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. తెలంగాణకు సంబంధించి మొదటి జాబితాలో నాలుగు స్థానాలకు (జహీరాబాద్ %--% సురేశ్ కుమార్ షెట్కర్, నల్గొండ %--% కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబ్‌నగర్- చల్లా వంశీచందర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్) అభ్యర్థులను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇంకా.. ఖమ్మం, భువనగిరి, నిజామాబాద్, హైదరాబాద్, మెదక్, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు ప్రకటించిన మూడు జాబితాల్లో కాంగ్రెస్ 139 మంది అభ్యర్థులను ఖరారు చేసింది.

ఎన్నికల విన్యాసాలు!

ఎన్నికల విన్యాసాలు!లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత వారంలో మూడు పరిణామాలు చోటు చేసుకున్నాయి. అందులో ఒకటి సానుకూలమైనది కాగా, రెండు ప్రతికూలమైనవి. ఇందులో మొదటి పరిణామం-ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 12వ తేదీకల్లా ఎన్నికల కమిషన్‌కు అందచేయాలంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఆదేశించడం. అలాగే మార్చి 15కల్లా ఈ బాండ్ల వివరాలన్నింటినీ ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో వుంచాలంటూ ఇ.సి ని కోరడం. బాండ్ల వివరాలను అందచేయడానికి జూన్ 30 వరకు నాలుగు మాసాలపాటు గడువు కావాలంటూ ఎస్‌బిఐ కోర్టును కోరిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి. ఎస్‌బిఐ చేసిన విజ్ఞప్తిని సుప్రీం కోర్టు నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దీంతో ఎట్టకేలకు బీజేపీకి నిధులను విరాళాలుగా ఇచ్చిన వారెవరో, వారెంత మేరకు అందచేశారో ప్రజలు తెలుసు కోగలుగుతారు. ఈ డేటాను విశ్లేషించినట్లైతే ఇందులో క్విడ్ ప్రోకో లాంటిదేమైనా జరిగిందా? అలాగే విరాళాలు అందచేసిన కంపెనీలు ఏవైనా కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలను, దాడులను ఎదుర్కొన్నాయా? అనేది నిర్ధారించ డానికి వీలవుతుంది. దీనివల్ల, దేశాన్ని పాలిస్తున్న హిందూత్వ- కార్పొరేట్ అవినీతి బంధాన్ని ఎన్నికల సందర్భంగా మరింత మెరుగ్గా సమీక్షించడానికి దోహదపడుతుంది.

ఇక రెండో పరిణామం-పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) నిబంధనలను నోటిఫై చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న తిరోగమన చర్య. 2019 డిసెంబరులో ఈ చట్టాన్ని ఆమోదించగా, నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు, అది కూడా లోక్‌సభ ఎన్నికలకు కొద్ది రోజులు ముందుగా నిబంధనలను ప్రకటించారు. కొన్ని మతాలకు చెందినవారు మాత్రమే పౌరసత్వాన్ని ఫాస్ట్‌ట్రాక్‌లో అందిపుచ్చుకోగలిగేలా ఈ సిఎఎ నిబంధనలను రూపొందించారు. ముస్లింలను మినహాయించారు. సిఎఎకి సంబంధించి రాజ్యాంగ, చట్టపరమైన ప్రధాన అభ్యంతరాల గురించి ఇక్కడ ప్రస్తావించనవసరం లేదు. కానీ, ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువస్తున్న నిబంధనలను తీవ్రంగా వ్యతిరేకించాల్సి వుంది. ఈ నిబంధనల వల్ల తలెత్తుతున్న ప్రధాన సమస్య ఏమిటంటే, దీనికి కటాఫ్ తేదీని 2014 డిసెంబరు 31గా నిర్ధారించారు. అయితే ఇది అస్సాం ఒప్పంద నిబంధనలను ఉల్లంఘిస్తోంది. అస్సాం ఒప్పం దానికి కటాఫ్ సంవత్సరాన్ని 1971గా నిర్ధారించారు. సిఎఎను ఆమోదించి నపుడు అస్సాంలో పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తడానికి ఇదే ప్రధాన కారణం.

అదీకాక, పౌరసత్వం కోసం పెట్టుకునే దరఖాస్తు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి పాత్ర లేకుండా చేసేలా నిబంధనలను రూపొందించారు. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఈ దరఖాస్తుల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన సాధికార కమిటీలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో నిండిపోయాయి. రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు రెండింటిలోనూ రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానితులు ఒక్కరు మాత్రమే వున్నారు. తమ రాష్ట్రంలో నివసిస్తున్న వారు పౌరసత్వం కోసం అర్హులా కాదా అనేది గుర్తించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి పాత్ర లేకుండా చేసేందుకే ఇదంతా చేశారనేది స్పష్టమైపోతోంది. ఒక విచిత్రమైన లాజిక్ ప్రకారం పోస్టల్, రైల్వే శాఖలకు చెందిన అధికారులు ఈ పని చేయడానికి సరిపోతారని భావించారు.

ఇక్కడ సిఎఎ రాజ్యాంగ విరుద్ధమని సవాలు చేస్తూ దాఖలైన దాదాపు 200 పిటిషన్లను విచారణకు చేపట్టకుండా, వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సుప్రీంకోర్టు విస్మరించింది. ఎన్నికల బాండ్ల విషయంలో, 370వ అధికరణను రద్దు చేసిన కేసుల్లో తీర్పు నివ్వడంలో సుప్రీంకోర్టు చేసిన జాప్యం, వైఫల్యాల వల్ల మోడీ ప్రభుత్వం అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన చర్యలు తీసుకోవడానికి వీలు కలిగింది. ఇక మూడవ పరిణామం-భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)కి సంబంధించినది. రాబోయే లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై ప్రత్యక్ష ప్రభావం చూపే అంశమిది. గత వారంలో ఎన్నికల కమిషనర్లలో ఒకరు అరుణ్ గోయెల్ అకస్మాత్తుగా రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో, ఇక ఎన్నికల కమిషన్‌లో మిగిలిన ఏకైక వ్యక్తి ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్. ఎన్నికల కమిషన్‌లోని మూడవ సభ్యుడు కొన్ని మాసాల క్రితమే రిటైరయ్యారు.


PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ఎన్నికల బాండ్ల డేటా విడుదల చెయ్యండి...!
CAA!!
CAA
SATISH ACHARYA

అరుణ్ గోయెల్ నియామకం కూడా 2022 నవంబరులో చాలా హడావిడిగా జరిగింది. ఆనాడు ఈ చర్యను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ప్రశ్నించింది. ఎన్నికల కమిషనర్ల నియామకపు ప్రక్రియను తటస్థ స్వతంత్ర కమిటీ చేపట్టాలంటూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం ఈ చర్యను ప్రశ్నించింది. అరుణ్ గోయెల్ రాజీనామాకు వాస్తవ కారణమేంటన్నది స్పష్టంగా తెలియరాలేదు. కానీ, దీనివల్ల కమిషన్‌లో రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ), ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఈ ముగ్గురితో కూడిన కమిటీ సిఫార్సుల ప్రాతిపదికన సి.ఇ.సిలు, ఇ.సిల నియామకం జరగాలని గతేడాది మార్చిలో సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వం జోక్యం చేసుకోవడం, అలాగే అన్ని రూపాల్లో లొంగదీసుకోవడాలకు దూరంగా వుండడం ద్వారా స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలను నిర్వహించే కర్తవ్యాన్ని ఇ.సి.ఐ నిర్వర్తించడానికి వీలుగా ఇది అవసరమని కోర్టు అభిప్రాయపడింది.

అయితే, సుప్రీంకోర్టు రూలింగ్ తర్వాత, సి.ఇ.సి, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకాలు, పని పరిస్థితు లకు సంబంధించి మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక బిల్లును తీసుకువచ్చింది. ఈ చర్యతో సెలక్షన్ కమిటీ నుండి సిజెఐ తొలగించ బడ్డారు. దానికి బదులుగా, ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రి కమిటీలో వుంటారు. ఆ రకంగా, ముగ్గురు సభ్యులుగల కమిటీలో ప్రభుత్వానికే మెజారిటీ వుండడంతో సుప్రీంకోర్టు సిఫార్సు ప్రయోజనాన్ని ఇది దెబ్బతీస్తోంది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసేందుకు మార్చి 14న త్రిసభ్య కమిటీ సమావేశమైంది. ఊహిం చినట్లుగానే, ప్రభుత్వం సూచించిన ఇద్దరే సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేష్ కుమార్ ఎంపికయ్యారు. సిఇసితో వీరిద్దరు కలిసి త్వరలో ప్రకటించబోయే లోక్‌సభ ఎన్నికలను నిర్వహించనున్నారు. రాజ్యాంగ సంస్థల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలే ఒక పద్ధతి ప్రకారం తుడిచిపెట్టబడుతున్న నేపథ్యంలో స్వతంత్ర సంస్థగా వుండాల్సిన ఎన్నికల కమిషన్ విధ్వంసం అరిష్టమే. ఇది పార్లమెంటరీ ప్రజాస్వా మ్యానికి తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తుం దనడంలో ఎలాంటి సందేహం లేదు.

బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మారోజు.అనిల్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 21 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా మారోజు అనిల్ కుమార్ ను మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్. గురువారం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ నన్ను ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు మండల .అధ్యక్షులు . బోళ్ల సుదర్శన్.రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి. జిల్లా సెక్రెటరీ కొప్పుల యాదిరెడ్డి అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణకు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

గని ప్రమాదంలో మృతి చెందిన మైనింగ్ సర్దార్ మచ్చా రమేష్ కుటుంబీకులకు అండగా ఉంటాం

బెన్ఫిట్.చెక్కును అందజేసిన ఏఐటీయూసీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ :

లమంచిర్యాల జిల్లా గురువారం కాసిపేట -2వ గని సీనియర్ మైనింగ్ సర్దార్ మచ్చా. రమేష్ ఇటీవల గని ప్రమాదంలో గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో చేరడమైనది. వైద్యం పొందుతూ ఇటీవల మరణించినాడు దెబ్బ రిపోర్టు అన్ ఫీట్ లో ఉన్న మచ్చ రమేష్ కి మైన్ ఆక్సిడెంట్ ధ్రువీకరించి వారి కుటుంబంలో ఉద్యోగము మరియు పూర్తిస్థాయి కాంపెన్సేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య , ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డైరెక్టర్ మరియు సీ%డ%ఎం డి తో మాట్లాడి యాక్సిడెంట్ రిపోర్టుగా ధ్రువీకరించబడినది.దీనికి యాజమాన్యం ఒప్పుకోకపోవడంతో గని పై మృతుని కుటుంబానికి రావలసిన బెనిఫిట్స్ చెక్కులు గని మేనేజర్ జి. లక్ష్మీనారాయణ గుర్తింపు సంఘము ఏఐటియుసి యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం. మల్లేష్ సింగరేణి సంస్థ నుండి రావాల్సిన చెక్ ని వారి కుటుంబ సభ్యులకు అందించినారు గుర్తింపు సంఘం యూనియన్ తరపున వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పేర్కొ న్నారు ఈ కార్యక్రమం లో వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్ , సర్వే ఆఫీసర్ ప్రకాష్ పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ . పాల్గొన్నారు.

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా భువనగిరి లోక్ సభ స్థానం నుండి అవకాశం కల్పిస్తే ఎంపీగా పోటీ

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 21 ప్రజా గొంతుక ప్రతినిధి

మలి దశ తెలంగాణ ఉద్యమకారుడిగా.భువనగిరి పార్లమెంటు స్థానానికి అవకాశం కల్పిస్తే పోటీ.చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో అన్నారు మలిదశ తెలంగాణ ఉద్యమంలో 26 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 100 బైండోవర్ కేసులు.మీద వేసుకొని. రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన వ్యక్తిగా అన్ని రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వాలని ఆయన అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు ఒక సాధారణ వ్యక్తిగా దళిత కులమునకు అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా భువనగిరి పార్లమెంట్ నుంచి గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు

పార్లమెంటు ఎంపీ సీటు బీసీలకే కేటాయించాలి

మార్చి 21 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సీటును అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. ఓట్లు వేసేది మేము సీట్లు మీవా అని ఆయన ప్రశ్నించారు బీసీలకు టికెట్ ఇవ్వకుంటే తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు.

నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం//మార్చ్ 21 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం పరిధిలోని గొల్లూరు గ్రామం బిఆర్ఎస్ పార్టీకి చెందిన తమ్మలి. నాగ రాజు తమ్ముడు" తమ్మలి ఆంజనేయులు" అకాల మరణవార్త తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గొల్లూరు గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబ సబ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

గ్రామ మాజీ సర్పంచ్ మంద.కుమార్,ఎంపీటీసీ రమేష్,పిఏసీఎస్ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు డి .శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి.మనోహర్,కేసి తాండ మాజీ సర్పంచ్ మోతిలాల్ నాయక్,పిఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు..పార్టీకి చెందిన తమ్మలి. నాగ రాజు గారి తమ్ముడు" తమ్మలి ఆంజనేయులు" అకాల మరణవార్త తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గొల్లూరు గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబ సబ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

గ్రామ మాజీ సర్పంచ్ మంద.కుమార్,ఎంపీటీసీ రమేష్,పిఏసీఎస్ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు డి .శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి.మనోహర్,కేసి తాండ మాజీ సర్పంచ్ మోతిలాల్ నాయక్,పిఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు..

మహిళల భద్రతపై షిటీమ్ అవగహన సదస్సు...!

"షీ" టీమ్
మహిళల భద్రత కోసం
"షీ" టీమ్ - పెద్దపల్లి జిల్లా 6303923700
రామగుండం పోలీస్ కమీషనరేట్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

మహిళల భద్రత,ఈవిటిజింగ్ పై పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టిపిసి ఇందిరమ్మ కాలనిలోని నాక్ సెంటర్లో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఎన్టిపిసి ఎస్సై రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో %ూూ×% మల్లారెడ్డి షిటీమ్ తో కలిసి మహిళలకు చట్టలపై, పోకిరిలా ఆగడాలు, వేధింపులు పట్ల అప్రమత్తత,ఎవరైనా ఈవిటిజింగ్ అసభ్యకరంగా ప్రవర్తించిన ఇబ్బందులకు గురి చేసిన వెంటనే సెల్ 6303923700 నెంబరకు సమాచారం ఇస్తే ఆలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని సమాచారం, పిర్యాదు చేసిన మహిళల పేరుల్లు గొప్యంగా ఉంచుతామని షిటీమ్ సభ్యులు తెలుపారు.ఈ కార్యక్రమంలో కె జగన్, నాక్ సెంటర్ ట్రైనర్ ఉమారాణి మరియు సెంటర్ ఉద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టిన రోజు సందర్భంగా గోశాలకు వ్యాసం అందజేసిన చిన్నారి అభిజ్ఞ శ్రీ,

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో గల శ్రీ ధర్మశాస్త్ర గోశాల లోని గోవులకు గ్రాసం నిమిత్తం సుల్తానాబాద్ వాస్తవ్యులు, తమనవేణి లావణ్య- సురేష్ కూతురు అభిజ్ఞ శ్రీ, పుట్టిన రోజు సందర్భంగా గోవుల కు 50/- కేజీల దాన అందజెశారు.ఈ కార్యక్రమంలో దాత చిన్న కూతురు స్మితిక, శ్రీ గోశాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య,ఎనగందుల శివకృష్ణ, జాకీ రమేష్, నల్ల వెంకటేష్.నూక రామదాస్, గుండా రవీందర్ పాల్గొన్నారు. దాతకు గోశాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, శాలువాతో సత్కరించి గోమాత ప్రతిమను అందజేశారు.

ప్రైమరీ పాఠశాలలో విద్యార్థిడిపై ఉపాధ్యాయుడి ప్రతాపం...!

యూకేజీ విద్యార్థిడిని కిరాతకంగా పెన్నుతో పొడిచిన ఓ టీచర్...!

ప్రజా గొంతుక/రామగుండం ప్రతినిధి

అక్షరాలు దిద్దించాల్సిన చేతులు ఆయుధాలుగా మారుతున్నాయ అంటే అవుననే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.పాఠశాలలో చదువు చెప్పాల్సిన కొంతమంది సిబ్బంది విద్యార్థులను దండిస్తున్న తీరు అందరిని కలిచివేస్తుంది. కనీస వయసు కూడా నిండని విద్యార్థులపై కనికరం లేకుండా ప్రవర్తిస్తున్న తీరు ఆగ్రహానికి గురి చేస్తుంది. ఇప్పటికే గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని పాఠశాలలు వివాదాస్పదంగా మారుతుంటే మరి కొన్ని పాఠశాలలో విద్యార్థులను చితకబాదిన సంఘటనలు వరుసగా చోటు చేసుకుంటూ ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురికావాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లోని ఓ ప్రైమరీ పాఠశాలలో గత రెండు రోజుల క్రితం యూకేజీ చదువుతున్న విద్యార్థిడిని ఓ టీచర్ పెన్నుతో పొడవడంతో కంటి వద్ద బాలుడికి గాయమైంది. దీంతో ఈ సంఘటనపై విద్యార్థి తండ్రి పాఠశాల యాజమాన్యంపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పాటు

విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థులపై వరుసగా జరుగుతున్న ఈ ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందే పరిస్థితులు నెలకొంటున్నాయి.

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనికి...!

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

పాఠశాల విద్యాశాఖ
Toll Free:1800-125-7462
SRINIVASA
శ్రీనివాస
AIR COOLERS

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్(ఐజి) పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరిఖని లోని ప్రభుత్వ బాలికల పాఠశాల,సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ లోని పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పదవతరగతి పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు.పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు.పదవతరగతి పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష సమయం కన్నా గంట ముందు పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీస్ వారు తనిఖీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత మరియు జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని,విద్యార్థులు ఎవరు కూడా పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ ,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహ నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొన్న

నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ / నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ.రెండో వార్డ్ కౌన్సిలర్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి కుమారుడు వంశీ – తేజస్వి వివాహ నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, నిడమనూరు జడ్పిటిసి నందికొండ రామేశ్వరి, అనుముల మండల వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ ముఖ్య సలహాదారుడు ఎడవల్లి మహేందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హాలీం, అంజాద్ ఖాన్,షేక్ జలీల్, వెంపటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ములుగు గాంధీ పార్కులో పూర్తికాని టాయిలెట్లు, సందర్శకులకు తప్పని తిప్పలు.

– అత్యవసర పరిస్థితుల్లో అంతే మరి..

పట్టించుకోని అధికారులు

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 21: ములుగు జిల్లా కేంద్రంలోని పాత కూరగా యల మార్కెట్ ఒకప్పుడు వినియోగదారులతో కలకల లాడుతూ ఉండేది. కూరగాయల మార్కెట్ ను వేరే ప్రదేశానికి తరలించిన తర్వాత పాత కూరగాయల మార్కెట్ స్థానంలో గాంధీ పార్క్ ను ఏర్పాటు చేశారు. గాంధీ పార్క్ లో ఆహ్లాదకరమైన వాతావ రణంను సందర్శకులకు అందించాలనే తాపత్రయంతో రకరకాల మొక్కలను పెంచారు. సమావేశాలు నిర్వ హించుకోవడానికి వీలుగా అతిథి భవన నిర్మాణాన్ని కూడా ఏర్పాటు చేశారు. సిటీ సెంటర్ పాయింట్ లో ఉన్న గాంధీ పార్క్ ను సందర్శించే వారికి, అతిథి భవన నిర్మా ణంలో సమావేశం నిర్వహించు కునే వారికి అత్యవసర పరిస్థి తుల్లో మూత్ర విసర్జన చేయడా నికి కనీసం టాయిలెట్లు కూడా లేవని సందర్శకులు ప్రజలు అంటున్నారు. పొరపాటున గాంధీ పార్కుకు వస్తే అత్యవ సర పరిస్థితుల్లో వాష్రూమ్స్ అందుబాటులో లేకపోవడం సందర్శకులకు ఇబ్బందికరంగా మారింది. లక్షలు ఖర్చుపెట్టి వ్యాపార సముదాయ భవనా న్ని నిర్మిస్తే బాగుండునని ఆరోపి స్తున్న ప్రజల ఆలోచనకు విరు ద్ధంగా నిర్మించిన గాంధీ పార్కు విశాలంగా లేకపోవడంతో పాటు, సందర్శకులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని తెలుపు తుందని ప్రజలు ఆరోపిస్తు న్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన గాంధీ పార్క్ లో టాయిలెట్ల నిర్మాణం ఏపాటితో అధికారులే తేల్చాలని ప్రజలు అంటు న్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధి కారులు తక్షణం స్పందించి సమగ్ర విచారణ జరిపి కనీస సౌకర్యాలపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సందర్శకులు, ప్రజలు కోరుతున్నారు.



టీ జీ పి ఏ కల్లూరు మండల కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/ ప్రతినిధి ఇరుగు పుల్లారావు

తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు జనరల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఎన్నిక కల్లూరు మండల కేంద్రము లో నిర్వహించడం జరిగింది కల్లూరు మండల అధ్యక్షునిగా లింగపోగు కృష్ణయ్య జనరల్ సెక్రెటరీ గా మాటిపోగు వెంకటేశ్వర రావు ట్రేజరర్ గా లింగాపోగు లక్ష్మయ్య వైస్ ప్రెసిడెంట్ గా లింగపొగు సుజాత వైస్ ప్రెసిడెంట్ గా ఖమ్మంపాటి ప్రకాష్ జాయింట్ సెక్రెటరీ కటికురు నిర్మల ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి కోట లోకేష్ మరియు జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు జనరల్ సెక్రెటరీ పొట్ట పింజర చిట్టిబాబు వైస్ ప్రెసిడెంట్ ముత్యాల రాజు వైరా మండల కమిటీ సభ్యులు ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి కేశంపేట జడ్పిటిసి

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..

ఎమ్మెల్యేకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ప్రజా గొంతుక :తెలంగాణ బ్యూరో

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం అదేవిధంగా పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీఖాన్ బాబర్, రఘు, కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

అనసూయ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలి

10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు డిమాండ్

ప్రజా గొంతుక :షాద్ నగర్

చౌదర్ గూడా మండలానికి చెందిన మధ్యాహ్నం భోజనం కార్మికురాలు అనసూయ రాత్రి గుండెపోటుతో మరణించారనీ ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని అలాగే హఠాన్మరణం చెందిన అనసూయ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేసియా 10 లక్షలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా మధ్యాహ్నం భోజనం కార్మికురాలుగా విద్యార్థులకు భోజనాలు వండుతూ సేవ చేసిన అనసూయ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి ఏఐటీయూసీ జిల్లా కమిటీ తరపున రాగాడ సానుభూతిని తెలియజేశారుప్రభుత్వం తక్షణమే ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశాడు.

సేవాతత్పరుడు-వైష్ణవి కన్స్ట్రక్షన్స్ అధినేత మరియు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్-బుసిరెడ్డి పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ మనోధైర్యం చెప్పి అండగా వుంటా అన్ని విధాలా ఆదుకుంటా అని అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపిస్తున్నబుసిరెడ్డి పాండురంగారెడ్డి నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,త్రిపురారం మండలం,త్రిపురారం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి నల్లగంటి పెంటమ్మ వయస్సు 85సంవత్సరాలు స్వర్గస్తులు అయ్యినారని మాకు వెంకటేశ్వర్లు ద్వారా తెలియజేయగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ వారు అంత్యక్రియల అనంతరం భోజనాలు పంపించడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి తెలియజేస్తూ సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరడమైనది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు మాట్లాడుతూ అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమైనది.దానాలన్నింటిలో కెల్లా అన్నదానం మిన్న మనిషిని పూర్తిగా సంతృప్తి పరచేది ఒక్క అన్నదానం మాత్రమే.భగవంతుడు ఇచ్చిన సంపదలో మనిషి బ్రతికివున్నన్ని రోజులు అహంబ్రహ్మస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నాను అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

గ్రామ శాఖ అధ్యక్షుడిగా కోతి రాములు

ప్రజా గొంతుక ప్రతినిధి/లింగాలఘణపురం:

మండలం లోని వడ్డిచెర్ల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గ్రామ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గ్రామ శాఖ అధ్యక్షుడిగా కోతి రాములు గౌడ్ ని ఉపాధ్యక్షులుగా గండి కార్తీక్,ఎండి యాకూబ్ ని ప్రధాన కార్యదర్శిగా సానిక భద్రయ్య ని కార్యదర్శులుగా కొంగరి స్వామి,కొలుపుల నరేష్ ని కోశాధికారిగా గుండ పాండు ని సహాయ కార్యదర్శిగా కానుగంటి రవి,మానుపాటి ఎల్లయ్య ని సోషల్ మీడియా కన్వీనర్ గా దూసరి శంకర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు,గ్రామ కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర వాస్తవ్యులు వాసిరెడ్డి బేబీ సరోజినీ వర్ధంతి సందర్భంగా వారి మనమరాలు ఆళ్ళ నాగవహిని వారి భర్త టీను సాయి భార్గవ్ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.

బేబీ సరోజినీ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరుపున దేవుని ప్రార్థిస్తున్నాము.

ఆళ్ళ నాగ వాహిని తరపున వారి తల్లిదండ్రులు వాసిరెడ్డి కృష్ణా ప్రసాద్ సృజన ఈ అన్న వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఆళ్ల నాగ వాహిని సాయి భార్గవ్ మీ నాయనమ్మ వర్ధంతి సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం, మధిర. 8328226423.

పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్

ప్రజా గొంతుక న్యూస్

మంచిర్యాల జిల్లా.రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం పెద్దపల్లి టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ టిఆర్ఎస్ కార్యాలయంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు అనుస రించాల్సిన విధి విధానాలు నాయకులకు వివరించి నారు రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ స్థానాన్ని అత్యధిక.మెజార్టీతో గెలిపించాలని ప్రతి కార్యకర్త కష్టపడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సుదర్శన్ గౌడ్ టౌన్ ఇన్చార్జి గాన్ల.సమ్మయ్య సీనియర్ నాయకులు.డాక్టర్ రాజా రమేష్ మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక

ఏపీఎంఎస్ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ గా.. భాకరం లావణ్య.

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చ్ 21
ప్రజా గొంతుక. ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా. భువనగిరికి చెందిన బాకారం లావణ్య ని అంబేద్కర్ పూలే మహాజన సంఘం- ఏపీఎంఎస్ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ గా. నియమిస్తూ. గురువారం నియమాక పత్రం అందజేసిన అంబేద్కర్ పూలే మహాజన సంఘం వ్యవస్థాపాక అధ్యక్షులు. మంతూరి ఆంజనేయులు. గురువారం నుండి. అంబేద్కర్ పూలే మహాజన సంఘం ఏపీఎంఎస్. మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా బాకారం లావణ్య, బాధ్యతలు చేపట్టడం జరిగింది మహానీయుల ఆలోచన విధానంతో ప్రజా సమస్యలపై స్పందిస్తూ. మహిళా సమస్యలపై ఉద్యమిస్తూ ముందుకు సాగుతానని లావణ్య అన్నారు. తనకు బాధ్యతలు అప్పజెప్పినందుకు మంతూరి ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు

శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ఉండి లెక్కింపు కార్యక్రమం

ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 21 న గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్ . పురేందర్ కుమార్ తెలిపారు.జోగులాంబ అమ్మవారి ఆలయంలో జరిగిన ఈ హుండీ లెక్కింపులో భాగంగా 38 లక్షల 75 వేల 701 రూపాయలు ఆదాయం వచ్చింది .అదే విధంగా స్వామివారి ఆలయంలో 5 లక్షల 81 వేల 150 ఆదాయం వచ్చింది .

అన్నదాన సత్రంకు సంబంధించి రూ.62వేల 123 రూపాయల ఆదాయం వచ్చింది అని తెలియజేశారు.మెత్తం మీదుగా రూ.45 లక్షల 18వేల 974 ఆదాయం వచ్చిందని ఆలయ ఇఓ పురేందర్ కుమార్ తెలిపారు.విదేశీ కరెన్సీతో పాటు 47 గ్రాముల 330 మిల్లి గ్రాముల మిశ్రమ బంగారు రాగా, 397 గ్రాముల 78 మిల్లి గ్రాముల మిశ్రమ వెండి లభించింది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చిన్నకృష్ణయ్య ఆలయ ప్రధానార్చకులు ఆనంద్ శర్మ సభ్యులు వెంకటేష్ నీలప్ప ఏపీ జి వి బి మేనేజర్ వెంకటేశ్వర తదితరులు ఉన్నారు.

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బి .ఎం. సంతోష్ు-

ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహన్ తో కలిసి మండలాల వారిగా ప్రజలకు అందిస్తున్న త్రాగునీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎక్కడైన నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాను గ్రామాలలో నిరంతరం అందించాలని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావులు, హ్యాండ్ పంపుల ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్ధం చేయాలని అన్నారు. మరమ్మత్తు పనులన్నీ మూడు రోజులలో పూర్తి చేయాలని, అందుకు అవసరమైన గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. పైప్ లైన్లు మోటార్లను కూడా సరిచూసుకోవాలని సూచించారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు.

ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వరరావు, జిల్లా పరిషత్ సి ఈ ఓ కాంతమ్మ, ఇన్చార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో లు, ఎంపిఓ లు, మిషన్ భగీరథ డి ఈ, ఏ ఈ లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

రాయికల్ లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్
విలేజ్ టూ విలేజ్
SWETHA TRADERS

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 24/7 క్రికెట్ టీం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విలేజ్ టు విలేజ్ గురువారం రోజున ఘనంగా పట్టణంలోని సదే బీమ్ మైదానంలో ప్రారంభించడం జరిగింది అని టోర్నమెంట్ ఆర్గనైజర్లు సుంకె వంశీ,రాంకీ తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటిపెల్లి రాంరెడ్డి, తురగ శ్రీధర్ రెడ్డి మ్యాకల రమేష్,మ్యకల కాంతారావు,ఎలిగెటి అనిల్ ,మోర రామ్మూర్తి,పుర్రె శ్రీధర్, బత్తిని నాగరాజు, పెండేల గణేష్, భూక్యా రాకేష్ నాయక్, నరం శెట్టి మనోజ్,అమిర్ అలి,మ్యకల భాను విచ్చేశారు. క్రీడాకారులు పెద్ద ఎత్తున ఈ పోటీల్లో పాల్గొన్నారు అని నిర్వాహకులు తెలిపారు.

హాస్పిటల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

L&T Construction
TIMS LB NAGAR PROJECT

-టీమ్స్ హాస్పిటల్ పనులను పరిశీలించిన వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు.

ప్రజా గొంతుక :రంగా రెడ్డి బ్యూరో

రంగారెడ్డి జిల్లా బ్యూరో న్యూస్:గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కొత్తపేటలో నిర్మిస్తున్న టీమ్స్ హాస్పిటల్, మహేశ్వరం మెడికల్ కాలేజీ పనులకు సంబంధించి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి సమావేశం నిర్వహించారు.మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రతిపాదనలు,అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది.ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న కొత్తపేట టీమ్స్ హాస్పిటల్ పనులను వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు, వైద్య ఆరోగ్య జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి పరిశీలించారు.టీమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్ అండ్ టి ఇంజనీర్స్ వివరించారు.నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు.హాస్పటల్ నిర్మాణ పనుల పురోగతి పై ఆరా తీస్తూ, పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను సెక్రటరీ ఆదేశించారు.ఈ పర్యటనలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, గచ్చిబౌలి టీమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ విమల థామస్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రియ, జిల్లా వైద్య

ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, తహశీల్దార్లు జానకి, విజయలక్ష్మి, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ మండల గౌడ సంఘం అత్యవసర సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

తెలంగాణ రాయికల్ మండల గౌడ సంఘము అత్యవసర సమావేశం.. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మండల గౌడ సంఘము నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ 19/03/24 రోజున మేము జగిత్యాల జిల్లా మండల గౌడ సంఘం వారిని కలవడం జరిగింది దానిని కొంతమంది గిట్టని వారు మా కమిటీ పై చేసినా ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నం.. మా నూతన గౌడ సంఘము ను మండలంలోని వివిధ గ్రామాల గౌడ సంఘము సభ్యులు సహకారంతో ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ ని రద్దు లేదా చెల్లదని పత్రిక ప్రకటన చేసుడు మీకు ఆ అధికారం కానీ హెూదా కానీ ఏమిమాత్రం లేదు అని తీవ్రంగా ఆగ్రహించినరు అని తెలంగాణ రాయికల్ మండల గౌడ సంఘము నూతన కమిటీ తెలియజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్,కొత్త కొండ లింగం గౌడ్,నాగుల మల్లయ్య గౌడ్, బొంగోని భుమగౌడ్,జోగిన పెల్లి తిరుపతి , అల్లకొండ స్వామిగౌడ్, అల్లకొండ సాయ గౌడ్, ముత్తయ్య,

వెంకన్న పాలకుర్తి రవి, బత్తిన రాజేశం, అనుపురం శ్రీనివాస్ గౌడ్,సురేందర్ గౌడ్,వెంకటేష్ గౌడ్,రాజ్ గౌడ్,శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు

కేశంపేట మండల నిర్దవెల్లి ఎంపీటీసీ దిద్దెల కిష్టమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరిక

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక : రంగారెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ నియోజక వర్గం లోని కేశంపేట మండల నిర్దవెల్లి టిఆర్ఎస్ పార్టీకీ చెందిన ఎంపీటీసీ దిద్దెల కిష్టమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కిష్టమ్మకు శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చేదురువెల్లి భాస్కర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి .ఎం. సంతోష్

ప్రజా గొంతుక గద్వాల టౌన్....................

స్థానిక అభ్యాసన ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ప్రతి రూమ్ కు వెళ్లి అయన పరిశీలించారు. మాస్ కాపీ జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 7212 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, ఈరోజు 7181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారని, 31 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎం ఈ ఓ శ్రీనివాసులు కలెక్టర్ కు ఈ సందర్భంగా తెలియజేశారు. చీఫ్ ఎగ్జామినర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మంథని మున్సిపల్ నూతన పాలక వర్గానికి

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చ్ 21

మంథని మున్సిపల్ అవిశ్వాస పర్వాన్ని విజయ వంతం చేసి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఎన్నికయిన చైర్మన్. వైస్ చైర్మన్ లు,కౌన్సిలర్ల ,సహకరించిన ఇతర నాయకులను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అభినందించారు.

హైదరాబాద్ ఆదర్శ నగర్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన ప్రత్యేక కార్యమంలో శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ నూతన చైర్మన్ పెండ్రు రమాదేవి వైస్ చైర్మన్ సీపతి బానయ్య లకు, సహకారం అందించిన కౌన్సిలర్ల కు,అవిశ్వాసం మొదటి నుండి చైర్మన్ ఎన్నిక వరకు కృషి చేసిన ఇనుముల సతీష్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

నూతన పాలక వర్గం సహకారంతో రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కోడ్ కు ఒకటి రెండు రోజుల ముందే మంథని పట్టణ అభివృద్ధి కోసం 22 కోట్ల రూపాయల నిధులు విడుదల కావడం జరిగిందని,ఎన్నికలు ముగిసిన అనంతరం పనులను యుద్ద ప్రాతిపదికన చేసే విధంగా చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్ కృషి చేయాలని కోరారు.పట్టణ ప్రజలు కోరుకునే ఆదర్శ వంతమైన ,నీతిమంతమైన పరిపాలన అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట ను పెంచే విధంగా కొత్త పాలక వర్గం పరిపాలన. ఉండాలని కోరారు.

సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకి మంథని మున్సిపల్ నూతన పాలక మండలి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి,అవిశ్వాసం కు సంపూర్ణ మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అవిశ్వాసం నోటీసు నుండి మొన్నటి నూతన ఛైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక

వరకు దాదాపు 50 రోజుల పాటు కష్టపడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల్ సతీష్ కు ,ముస్కుల లోకేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి ల సమక్షంలో ధన్యవాదాలు తెలిపిన శాలువా తో ఘనంగా సత్కరించారు .

కార్యక్రమంలో బాబుతో పాటు మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి,వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్స్ వేముల లక్ష్మి, కొట్టే పద్మ,నక్క నాగేంద్ర వి.కె.రవి, చొప్పకట్ల హనుమంతు,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుముల సతీష్ శ్రీనివాస్,గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్,నక్క శంకర్, ముస్కుల లోకెంధర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, లోకే రాము,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ పరిదిలో మాతృశ్రీ డిగ్రీ కళాశాలలకు చెందిన ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్దులు కలిసి జయశ్రీ గార్డెన్ లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సెక్రటరీ ఎం సుభాష్ రెడ్డి మరియు కళాశాల డైరెక్టర్ ఎం శ్రావణి హాజరైనారు.సుభాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్దులు తమలోని జ్ఞానాన్ని వెలికి తీస్తూ లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలు చేరుకునేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం మరియు విద్యార్దిని, విద్యార్దులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్దులు ఆట పాటలతో అలరించడం జరిగింది.

ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ ప్రతినిధి ఇరుగు పుల్లారావు:

లిమధిర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో వైరా సర్కిల్ తాటిపూడి గ్రామ అంగన్వాడి సెంటర్ నందు పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూపర్వైజర్ మాలతికుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెలలో పోషన్ పక్వాడ ప్రోగ్రాం చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా పోషన లోపల ఉన్న పిల్లలను గుర్తించి వారి యొక్క పోషణ స్థాయిని మెరుగుపరుచుటకు తలులకు కౌన్సిలింగ్ ఇవ్వటం అలాగే గర్భిణీ స్త్రీలు బాలింతలు మరియు పిల్లలకు రోజువారి సమతుల ఆహారం తీసుకోవాలని అన్ని రకాల చిరుధాన్యాలు పప్పు ధాన్యాలు ఆకుకూరలు పండ్లు పిండి పదార్థాలు మాంసకృతులు కొవ్వు పదార్థాలు తీసుకోవాలని అలా తీసుకున్నప్పుడే పోషణస్థితి మెరుగ్గా ఉంటుందని ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని ప్రతిరోజు సమతుల ఆహారం తీసుకోవడం వలన పిల్లలు వారి వయసుకు తగిన ఎత్తు బరువు పెరుగుతారని గర్భవతులలో పోషణ లోపాన్ని నివారించటం వలన ఆరోగ్యవంతమైన బిడ్డ పుడతారని ఆరోనెల లోపు పిల్లలకు తల్లిపాల ద్వారా సరిపడా పోషకాలు అందుతాయని ఆరోనెల నిండిన పిల్లలకు బాలామృతం మొదలుపెట్టాలని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించు పూర్వ ప్రాథమిక విద్యకు మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్ని పంపించాలని ఇక్కడ పోషకాహారంతో పాటు ఆటపాటలతో విద్యను నేర్పించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అనంతరం ర్యాలీ తీసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శ్రీదేవి శారద అరుణ గోపమ్మ సావిత్రి ఆశ కార్యకర్త లు ఝాన్సీ విజయలక్ష్మి ఏఎన్ఎం విజయలక్ష్మి గ్రామ దీపిక తేజశ్రీ తాటిపూడి పంచాయతీ సెక్రెటరీ వేణు గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుదర్శన హెూమంలో పాల్గొన్న భక్తులు

సుల్తానాబాద్ స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా కన్నుల పండుగగా జరిగింది పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు ఎమ్మెల్యే విజయ రమణారావు మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తదితరులు పత్రిక ఆహ్వానితులుగా హాజరయ్యారు బాలయ్య కమిటీ వారు ఎమ్మెల్యేలకు పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు కళ్యాణ తంతులో భాగంగా మాలమర్చిని నృత్యానికి పలువురు దంపతులు చేసిన అభినయం అందరిని ఆకట్టుకుంది గురువారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో సుదర్శన హెూమం నిర్వహించారు అనంతరం కూర్చో విగ్రహాలతో భక్తులు ఆలయ మాడవీధుల గుండా ఊరేగించారు ఆలయంలో అవిగ్రహాలతో ప్రముఖులు నృత్యాలు చేశారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు శుక్రవారం చక్రస్నానం పుష్పయాగం కార్యక్రమాలు ఉంటాయి భక్తులకు అన్నదానం కూడా చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సౌమిత్రి వేణు మాధవ్,శ్రావణ్ కుమార్ కమిటీ చైర్మన్ పల్లా మురళి సదా లక్ష్మి, శరత్,వికాస తరంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్ సునీత స్వరూప మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నాలుక కత్తి కంటే పదునైనది

ప్రజా గొంతుక// కవిత్వం

బల్పెక్కిన మాటలే......
ప్రగతికి నిరోధకలైతే.....
ప్రజాస్వామ్య మనుగడ...
ప్రమాదంలో పడుతుంది....
నాయకుడి పదునైన మాటలే...
ప్రతీకార జ్వాలను రగిలిస్తాయి...
పాలకుల ఒంటెద్దు పోకడలే...
ప్రభుత్వాలను కూల్చేస్తాయి....
అనవసరపు మాటలే.....
అనర్థాలను సృష్టిస్తుంది.....
కోపం,ఆవేశం పెరిగిపోతే....
ఆత్మీయత అనురాగాలు.....
దూరమైపోతాయి......
ఆశ,అత్యాశ కలిగితే...
మనుషులో దుర్గుణాలు....
మొదలవుతాయి......
చివరికి కుటుంబ బంధాలు...
మానవ సంబంధాలు....
మాయమైపోతాయి.....
ఆనందం ఆవిరై పోతే...
ఆర్తనాదాలు ఆరంభమైతాయి...
ఆవేశం కట్టలు తెగితే....
విషాదం విస్తరిస్తుంది...
ఆత్మీయ బంధాలు.....
అగుపించకుండా పోతే....
ప్రేమానుబంధాలు ....,
మాయమవుతాయి....
మాటలే గుణపాలై...
మనస్సును గాయపరుస్తే...
మానవ సంబంధాలు....
మాయమైపోతాయి......
ప్రగతి రథచక్రాలు......
పరుగులు పెట్టాలంటే....
నికార్సైన నీతివంతులు....
కదం తొక్కుతూ కదలాలి.....
మానవ సంబంధాల ఐక్యతకై....
కలిసి ముందుకు నడవాలి...
వ్యక్తిగతంగా గౌరవం కన్నా....
దేశ ఖ్యాతిని వెలిగెత్తి చాటుటకై....
రక్షకుడిగా ముందడుగు వేయాలి...
ధర్మ రక్షణ స్థాపన కై....
కర్తవ్యా దీక్షతో కదం తొక్కుతూ...
జై హింద్ అంటూ ముందుకు
సాగాలి....

- వి.జానకి రాములు గౌడ్

ఏఈ మల్లయ్య ను అభినందించిన ప్రజలు

చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ వెంటనే స్పందించిన ఏ ఈ

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చి 21

మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో వెంటనే స్పందించిన ఏ ఈ చిన్నాల మల్లయ్య దగ్గరుండి మరి రిపేర్ చేయించడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ ఎస్ 6 మంథని 100 కె వి ఏ 11 కెవి ఫ్యూజ్ 11 కె.వి సైడ్ ఫేస్ కాయిల్స్ పూర్తిగా పంచర్ అవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. డి టి ఆర్ ఫెయిల్ ట్రాన్స్ఫార్మర్ తీగలపై కోతి పడి ట్రాన్స్ఫార్మర్ బర్న్ కావటంతో ఆయిల్ లీకేజ్ వల్ల కాయిల్స్ మొత్తం కాలిపోయాయని ఏఏ మల్లయ్య తెలిపారు. వినియోగదారుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే తమ సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు అక్కడే ఉండి బాగు చేయించడం పట్ల విద్యుత్ వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ నుండి ఆయిల్ పూర్తిగా లీక్ కావడం మూలంగా ఈ పరిస్థితి ఏర్పడిందని ఏఈ తెలిపారు. చెడిపోయిన ట్రాన్సారం బదులు మరొక ట్రాన్స్ఫార్మర్ను తెచ్చి అక్కడ ఏర్పాటు చేయడం మూలంగా విద్యుత్ సరఫరా అంతరానికి తెరపడింది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్మెన్ రమేష్ జూనియర్ లైన్మెన్లు శంకర్ రవి జగన్ సందీప్ లు ఏడు గంటలు కష్టపడి కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగించారు.

పోషణ పక్షం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

జిల్లా శిశు సంక్షేమ వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం భేటీబచావో భేటి పడావో కార్యక్రమం కొయ్యలగూడెం సెక్టార్ సూపర్వైజర్ సువర్ణ ఆధ్వర్యంలో పోషణ పక్వాడాలో బాగాంగ గర్భిణీలకు ,బాలింతలకు వెయ్యి బంగారు రోజుల ప్రాముఖ్యత సమతుల్యత పోషకాహారం , మిల్లెట్స్ గురించి జెండర్ ఈక్వాలిటి గురుంచి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నకొండూరు సబ్ సెంటర్ ఎంఒ డాక్టర్ నరేష్ ,హెల్త్ అసిస్టెంట్ సుధ అంగన్వాడి టీచర్స్ బి విజయలక్ష్మి,కే మాదవి,జి మంజుల మరియు అంగన్వాడి హెల్పర్స్ పాల్గొన్నారు.

అడవులను అణిచివేస్తే మన ఉనికికే ప్రమాదం

-బీట్ ఆఫీసర్ కొర్ర నీల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అడవులను స్వలాభం కోసం అణిచివేస్తే మన ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని బీట్ ఆఫీసర్ కొర్ర నీల అన్నారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను వారసత్వంగా వారికి అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తగ్గిపోతున్న అడవులను కాపాడే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. సకాలంలో వర్షాలు పడాలన్నా వాతావరణంలో కాలుష్యం ఏర్పడకుండా ఉండాలన్నా, వాతావరణ సమతుల్యత కాపాడుకోవాలన్నా అడవులే కీలకం అని పిలుపునిచ్చారు. అడవులతోనే మానవుల మనుగడని అందరికీ తెలిసిన అడవుల రక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పర్యావరణ సమస్యలు ఉత్పనం అవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఇంటి ముందు సైతం రెండు మొక్కలు నాటాలని, నాటడమే గాక సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు,వివిధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకార సంఘ భవనంలో జరిగిన స్వర్ణకార సంఘ ఎన్నికలలో భాగంగా అధ్యక్షులుగా పొలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం రోజున స్థానిక పట్టణ స్వర్ణకార సంఘ భవనం నందు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం అధ్యక్షులు పొలాస సత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రకాష్ రావు కోశాధికారి కనపర్తి భాస్కరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి, గౌరవాధ్యక్షులు బొజ్జ శంకరయ్య, ఉపాధ్యక్షులు కందుకూరి ఈశ్వరాచారి ,సహాయ కార్యదర్శి వెంకటస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాస ప్రదీప్ కుమార్, కార్యవర్గ సభ్యులచే పెద్దపెల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు మారు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి రామోజు రాజు ధ్రువీకరణ పత్రాలు అందజేసి, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కందుకూరి పూర్ణాచారి , గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నరసయ్య కట్ట సదానందం ,రంగు శ్రీనివాస్ రాజు , ముఖ్య నాయకులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు అందరూ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించచారు.

సీఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

ఖరీఫ్ 2023-24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని ఏప్రిల్ 30 లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో ఖరీఫ్ 2023-24 సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు

సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలనీ, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డి.టి. సి.ఎస్., రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో రిసోర్స్ పర్సన్ మెప్మా సిబ్బంది లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బందితో మాట్లాడుతూ బ్యాంకులో పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని రుణాలు పొందిన వారు చెల్లించకపోవడంతో వారి సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని భవిష్యత్తులో రుణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదని ఒకసారి అర్హత కోల్పోతే మరోసారి రుణం పొందే అవకాశం పోతుందని బ్యాంకులో పొందిన రుణాలను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించి తిరిగి రుణం పొందేందుకు అర్హత కలిగి ఉండాలని అన్నారు ఇట్టి రుణాలు మర్చి 31 వ తేదీ లోపు చెల్లించేలా రిసోర్స్ పర్సన్ మెప్మా లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం సి మౌనిక, బ్యాంకు అధికారులు వంశీ ఫాతిమా మెప్మా ఆర్ పిలు పలువురు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి నేతలతో సమావేశం...

రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లకు ముందస్తుగా కార్యకర్తల సమావేశం...

ప్రజా గొంతుక న్యూస్/మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ లు, బ్లాక్,మండల, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంత మెజారిటీనైతే ఓడిపోయామే అంతకంటే ఎక్కువ మెజారిటీతో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్గిని గెలిపించి రేవంత్ రెడ్డి గారికి కానుకగా ఇస్తామని అదే విధంగా రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసుకునే దిశలో కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేసేలా ముందుండి నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వెం నరేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి,పున్నారెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, కాంగ్రెస్ యువ నాయకులు కేపీ విశాల్, కాంగ్రెస్ నాయుకులు, ఏ బ్లాక్ నాయకులు, బి బ్లాక్ నాయకులు మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం

ప్రజా గొంతుక గద్వాల టౌన్.......

.. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చింతల పేటకు చెందిన టి .సీతమ్మ జ్ఞాపకార్థం వారి భర్త టి. సి . లింగయ్య అన్నదానం చేశారు. ఈ అన్నదానం నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరఫున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3616 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

జ్ఞాపకశక్తి రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఔషధాన్ని పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

జ్ఞాపక శక్తిని రోగ నిరోధక శక్తిని మేధాశక్తిని పెంపొందించే ఆయుర్వేద ఔషధాన్ని వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఔషధ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ బాలాజీ రావు ప్రారంభించారు.. చిన్న జీయర్ వారి ఆశ్రమంలోని ఆయుర్వేద ఆసుపత్రి నుంచి తయారు చేయబడిన ఈ ఔషధం జీరో వయస్సు నుంచి 16 ఏళ్ల వయసు గల పిల్లలకు పంపిణి చేశారు. పరిగడుపున పిల్లలకు ఈ ఔషధం వేయించడం వలన రోగ నిరోధక శక్తి జ్ఞాపకశక్తి మేధాశక్తి పెంపొందించబడుతుందని, ఆలోచనలు మెరుగుపరుస్తాయని, అలాగే మాటలు సక్రమంగా రాని వారికి సహాయపడుతుందని వికాస తరంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్, పోదిల్ల రమేష్ తెలిపారు. అలాగే ఆటిజం నుంచి కాపాడుతుందని, జీర్ణక్రియను పెంపొందిస్తుందని వివరించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున ఈ మందును సేవించాలని పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం 21 నెలల పాటు ఈ ఔషధాన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ ఔషధాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చిన్న జీవ స్వామి మంగళాశాసనతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పున్నమినేని స్వరూప, సాదుల సునిత, సౌమిత్రి శ్రావణ్ కుమార్, రంగాచార్యులు, అల్లాడి భగవాన్ తదితరులు పాల్గొన్నారు

ఆయిల్ పామ్ తోటలో వేసిన అంతర పంటలను

పరిశీలించిన: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఆయిల్ పామ్ సాగు ద్వారా మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో మంచి ఆదాయం లభిస్తుందని, అంతర పంటల సాగు పటిష్టంగా చేసే విధంగా అవసరమైన సహాయ, సహకారాలు వ్యవసాయ, ఉద్యనవన శాఖల ద్వారా అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులకు తెలిపారు గురువారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటించి ఆయిల్ పామ్ తోటలో వేసిన అంతర పంటలను పరిశీలించి, రైతులతో చర్చించి అంతర పంటల వలనకలుగుతున్న లాభాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు

ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ కు పంట వివరాలను తెలియజేశారు. దాదాపు 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట వేసి రెండు సంవత్సరాలు దాటిందని, వచ్చే సంవత్సరం దిగుబడి ఆశించే విధంగా ఉన్నదని తెలిపారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ప్లాంట్ రాచపల్లిలో తొందరగా ప్రారంభిస్తే మిగతా రైతులలో నమ్మకం కలిగి చాలా మంది ముందుకు వచ్చే అవకాశం ఉన్నదని, మరింత ఎక్కువగా సాగు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి పర్యటన రెండు రోజులు నిర్వహించాలని రైతులు కోరారు అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రైతులకు సంపూర్ణంగా సహాయ, సహకారాలు అందిస్తామని ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును వరికి ప్రత్యామ్నాయంగా ప్రోత్సహిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగు లాభాలు, ప్రభుత్వం కల్పించే సబ్సిడీల పై వ్యవసాయ విస్తరణ అధికారులు విస్తృతప్రచారం నిర్వహిస్తారని, అదే సమయంలో రైతులు సైతం ఇతరులకు ఆయిల్ పామ్ సాగుతో వచ్చే లాభాల గురించి వివరించాలని కలెక్టర్ కోరారు

ఆయిల్ పామ్ సాగు అంతర పంటలలో కోకో, తమలపాకు మొదలగు వాణిజ్య పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా అధిక లాభం వచ్చే అంతర పంటలు, వాటి సాగు అవసరమైన నేల, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని, రైతులు పండించే అంతర పంటలకు మంచి మార్కెటింగ్ ఉండే దిశగా అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు

భూ సమస్యలు ఉన్న రైతులకు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, దీని ద్వారా మన దరఖాస్తు స్థితిగతులు తెలుసుకోవచ్చుని, ఈ అంశాన్ని రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు ధరణి ద్వారా రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని, 90శాతం మేర సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, కోర్టు కేసుల్లో ఉన్న భూ వివాదాలు మాత్రమే పెండింగ్ లో ఉంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు జిల్లాలో క్షేత్రస్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అక్రమ ఇసుక రవాణాను వెంటనే నియంత్రిస్తామని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ తెలిపారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వేదింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు...

– పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి)

ఆపదలో తోడుగా%ా%.మహిళలకు అండగా పూర్తి భద్రతనిస్తున్న రామగుండం కమీషనరేట్ షీ టీమ్స్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి) తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో , ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు మరియు పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో ఎస్ హెచ్ ఈ టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ఆడపిల్లలను,మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి.. ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది.

రామగుండం కమినరేట్ నందు 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు (19 మార్చ్ 2024) షి టీమ్ అవగాహన కార్యక్రమాలు 166 నిర్వహించడం జరిగింది.ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 15 మంది అమ్మాయిలు రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగింది మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగింది.

గత వారం రోజులుగా ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మోటార్ సైకిల్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవిటీజింగ్ చేస్తున్న 12 మందిని ఆకతాయి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి వద్ద నుండి ఏడు మోటర్ సైకిల్స్ స్వాధీనం చేసుకుని వారందరిపై పెద్దపెల్లి, మంచిర్యాల, సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగింది

ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 6303923700 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు వెంటనే అందుబాటులో ఉంటుంది. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

ప్రధాన చౌరస్తాలో అస్తవ్యస్తంగా వాహనాల నిలుపుదల

అధికారులు చర్యలు తీసుకోవాలి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా

కుల్కచర్ల మండల పరిధిలోని 44 గ్రామాల ప్రజలు నిత్యం ఏదో పని మీద ప్రధాన చౌరస్తా సమీపంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు రాకపోకలను సాగిస్తుంటారు. ఇక్కడి నుంచే పలువురు పరిగి, మహబూబ్నగర్లకు ప్రయాణాలు చేస్తుంటారు. దీంతో నిత్యం చౌరస్తా రద్దీగా ఉంటుంది. ఇంత రద్దీగా ఉండే పరిగి- మహబూబ్నగర్ రెండు వరుసల రహదారి పక్కనే నిబంధనలకు విరుద్ధంగా అడ్డదిడ్డంగా ద్విచక్రవాహనాలు, నాలుగు చక్రాల వాహనాలను నిలు పుతున్నారు. గత ఏడాది నుంచి చిన్న వ్యాపారాలు చేసుకునే వారు రోడ్డుకు కనీసం నాలుగైదు ఫీట్ల లోపే డబ్బాలను ఏర్పాటు చేసుకోవడం సమస్యను మరింత జటిలం చేస్తోంది. కానీ పోలీసులు, రహదారులు, భవ నాల శాఖ గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణ ప్రాంగణం వినియోగంలోకి...

కుల్కచర్ల మండల కేంద్రంలో గత రెండేళ్ల క్రితం వరకు ప్రధాన చౌరస్తాలోనే ఆర్టీసీ బస్సులను నిలిపి ప్రయాణికులను తరలించేవారు. కానీ ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో గత పదిహేనేళ్ల ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగానే ఉండేది. దీంతో అధికారులు బస్సులను ప్రధాన చౌరస్తాలో ఆపడాన్ని రద్దు చేసి ప్రయాణ ప్రాంగణంలోకి బస్సులు వెళ్లేలా చేశారు. దీంతో ఆ మార్గంలో ఊహించని డిమాండ్ ఏర్పడింది.అక్కడ ఉన్న ప్లాట్ల యజమానులు చిన్న చిన్న వ్యాపా రాలు చేసే వారు డబ్బాలను వేసుకునేందుకు ఒప్పుకున్నారు. ఇది బాగానే ఉన్నా ప్లాట్ల యజమానులు తెలివిగా తమ ప్లాట్లను కొంత ముందుకు జరిపించి రోడ్డుకు సమీపంగా డబ్బాలను వేయించారు. ఇది ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఊహించని విధంగా ఎప్పుడైనా ఏదైనా వాహనం అదుపు తప్పితే మాత్రం ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ప్రాణ నష్టం ఏర్పడే అవకాశం ఉంది. దీనికి తోడు ప్రయాణ ప్రాంగణం నుంచి ప్రధాన చౌరస్తా వరకు వివిధ దుకాణాల ముందు రోడ్డుకు ఆనుకొని ద్విచక్రవాహనాలను ఇష్టారీతిన నిలుపుతున్నారు.

పలుమార్లు నోటీసులు ఇచ్చినా...

రోడ్డు పక్కనే వేసిన డబ్బాలు, చిరు వ్యాపారాల వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వాటిని అక్కడి నుంచి తొలగించి కొంత వెనక్కు జరిపించాలని గతంలో పంచాయ తీలో వార్డు సభ్యులు తీర్మానం చేసి నోటీసులను ఇప్పిం చారు. దీన్ని అమలు చేయాల్సిన సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

మరికల్ దారిలోనూ...

కుల్కచర్ల చౌరస్తా నుంచి మరికల్ వెళ్లే దారికి ఇరు వైపులా వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఇక్కడా తమ దుకాణాల ముందు భాగాన రహదారికి ఆనుకొని రోడ్డు వెంట అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలు ఉంటాయి.దీంతో ఇరు వైపులా రహదారిపై రాకపోకలను సాగిస్తున్న వారికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అధికారులు వెంటనే స్పందిస్తే ప్రయాణికులకు మేలు జరుగుతుంది

రహదారులకు అనుకొని ఏర్పాటు చేసిన డబ్బాలను రహదారులు, భవనాల శాఖ అధికారులు స్పందించి కొంత వెనక్కు జరిపితేనే మేలని స్థానికులు పేర్కొంటున్నారు. ఏదైనా ఊహించని ప్రమాదం జరిగిన తరువాత స్పందించే కన్నా కొంత ముందుగానే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇదే సమయంలో రోడ్డుకు సమీపంగా ద్విచక్రవాహనాలను ఇష్టారీతిన నిలిపే వారిపై పోలీసుల నిబంధనల మేరకు వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చెబుతున్నారు.వెంటనే దీనికి సంబంధించిన అధికారులు నిత్యం ఇదే రహదారిపై వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ కోరడం అధికారులను కోరినారు.

చెక్ పోస్ట్ వద్ద 24/7 పగడ్బందీగా తనిఖీలు

– ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి

– పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి)

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు 24/7 పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) తెలిపారు గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ గోదావరిఖని లోని గోదావరి బ్రిడ్జి వద్ద చెక్ పోస్ట్ మరియు జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ నిర్వహించాలని సూచించారు. వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రి సమయంలో రేడియం జాకెట్స్ ఉపయోగించాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించాలని సూచించారు. 10 లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని సీపీ తెలిపారు చెక్ పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావలిసిన అవసరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్ర సేన రెడ్డి, తదితరులు ఉన్నారు.

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన...

– పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,,(ఐజి)

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పరిశీలించారు ఈ సందర్భంగా గోదావరిఖని లోని ప్రభుత్వ బాలికల పాఠశాల, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ లోని పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షించారు. పదవతరగతి పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు. పదవతరగతి పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష సమయం కన్నా గంట ముందు పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీస్ వారు తనిఖీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత మరియు జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఎవరు కూడా పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదన్నారు ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ ,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వర స్వామీ ఆలయంలో ప్రత్యేక పూజలు...

– ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి :గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం, మల్యాల్ గ్రామంలో శ్రీ. విశ్వేశ్వర స్వామీ శివాలయం 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా విశ్వేశ్వర స్వామీ దేవాలయాన్ని సందర్శించుకోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, లంక సదయ్య, గజవెని సదయ్య, గ్రామస్థులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న పెద్దపల్లి.బి ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ప్రజా గొంతుక న్యూస్. మంచిర్యాల జిల్లా

చెన్నూరు నియోజకవర్గం గురువారం.లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గం లోని ఐదు మండలాలు, మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా, విద్యార్థి యువజన, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ , చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఉదయం మందమర్రి పట్టణంలో సిఈఆర్ క్లబ్, రామకృష్ణాపూర్ పట్టణంలోని పార్టీ ఆఫీసులో, జైపూర్ మండల్ అధ్యక్షులు అరవిందరావు స్వగృహంలో, చెన్నూరు పట్టణంలోని సంతోషిమాత ఫంక్షన్ హాల్ లో సమావేశాలు నిర్వహించారు.

ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై, ప్రచారంలో అనుసరించాల్సిన విధివిధానాలపై కార్యకర్తలకు నాయకులు దిశా నిర్దేశం ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటరీ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాలలో కార్యకర్తను నాయకులను అభ్యర్థి ఈశ్వర్ కి పరిచయం చేశారు.ఒక్క ఓటమితో ఎవరూ బాధపడద్దని మొండి ధైర్యంతో ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు.

9 సంవత్సరాల నర బిఆర్ఎస్ పాలనను మూడు నెలల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు.

రైతుబంధు నిలిపివేశారు, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆపివేశారు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించడం లేదు. పెన్షన్ల పెంపు జరగలేదు, మహాలక్ష్మి పథకం అమలు ఊసేలేదు.

గతంలో కేసీఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి కళ్ళ ముందు ఉందని వారు అందించిన సంక్షేమం ప్రజల అనుభవంలో ఉంది.

ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హోదాను సమర్థవంతంగా నిర్వహించి హుందాగా నిలుస్తామన్నారు.

పార్లమెంట్ ఎలక్షన్స్ వేదికగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడికక్కడ నిలదీయాలి.420 హామీలతోపాటు, ఆరు గ్యారెంటీలలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజల పక్షాన పోరాటం చేయాలంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో ఈశ్వరన్న గెలిపించాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటి. మోసపూరిత పథకాలు అమలు చేయలేక కాలయాపనతో ఎన్నికల్లో పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నది.కాంగ్రెస్ అరాచకాలను, హామీలపై నిలదీస్తున్న జర్నలిస్టులపై, ప్రజలపై, బీఆర్ఎస్ కార్యకర్తలపై విచక్షణ రహితంగా దాడులు, వేలాదిగా కేసులు పెడుతున్నారనిఎన్నికల్లో వివేక్ ప్రకటించిన మేనిఫెస్టోని అమలు చేయాలి.కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి ఈశ్వరనన్న భారీ మెజారిటీతో గెలిపించాలి. అని సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాలలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎన్నికల ముందు వచ్చిన వలస పక్షులు గడ్డం వివేక్, వినోద్, వంశీ

–పెద్దపల్లి పార్లమెంటరీ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల జిల్లా గురువారం పెద్దపల్లి బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చెన్నూరు నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ

ఎన్నికల ముందు వచ్చిన వలస పక్షులు గడ్డం వివేక్, వినోద్, వంశీ.అని అన్నారు.

తెలంగాణ కేసీఆర్ పాలన లో దేశంలోనే నెంబర్ వన్ లో నిలిపి

రాష్ట్ర రూపు రేఖలు మార్చారు అని తెలిపారుఒక నాయకుడు పట్టుదల ఉంటే జఠిలమైన సమస్యలకు పరిష్కారం చూపుతారు అనడానికి నిదర్శనం కేసీఆర్.రే అన్నారు.

నేను డబ్బుకోసం పనిచేసే పొలిటిషన్ ను కాదు.రియల్ లీడర్ ను.. ప్రజల కోసం బ్రతికే మనిషిని.తెలంగాణ రాక ముందు కరెంట్ లేదు , నీళ్లు లేవు, ఆకలి చావులు, వలసలు ఉండే..60 సంవత్సరాలు పాలించిన పాలకులు ఉచిత, కరెంట్, సాగు నీరు, ఎందుకు ఇవ్వలేదు. అది కేసీఆర్ కు ఎందుకు సాధ్యం అయ్యిందో ప్రజలు అర్థం చేసుకోవాలి అని అన్నారుకేసీఆర్ పాలనలో ఐటీ రంగంలో పరిశ్రమలకు 4 వందల కోట్లు పెట్టుబడులు కెటిఆర్ తెచ్చారు.అలాగే 18 లక్షల మందికి ఐటి రంగంలో ఉద్యోగాలు కేటీఆర్ హయాంలో ఇవ్వడం జరిగిందని అన్నారు.12660 గ్రామపంచాయతీలు పెరిగితే ఉద్యోగ కల్పన జరగలేదా...రెసిడెన్షియల్ స్కూల్ పెరిగితే కొత్త ఉద్యోగాలు రాలేదా..

కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తామే ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటుంది.సింగరేణిలో 18 వేల మంది డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ కదా...కాంగ్రెస్ పార్టీ అధికారం లో వచ్చాక పథకాల అమలు చేతకాక గత ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తుంది.తెలంగాణ వరప్రదాయాన్ని కాళేశ్వరంపై విష ప్రచారం చేస్తుంది. గోదావరి నీళ్లను ఒడిసిపట్టి రైతులకు అందించిన చరిత్ర కేసీఆర్ ది.

ప్రజలు కాంగ్రెస్ అబద్ధాల ప్రచారాలను నమ్మి మోసపోయి గోస పడుతున్నారు.

చాలా మంది నాయకులు దురాశతో పార్టీలు మారుతున్నారు. లక్షల మంది కార్యకర్తలతో బలంగా పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఉంది అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి బహిరంగ సభలో మానవ బాంబు అవుతానని అంటున్నాడు. ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నాడో ఆలోసించాలన్నారు.రైతుబంధు అడిగినందుకు సీఎం వారి మంత్రులు చెప్పుతో కొడతామని అహంకారంతో మాట్లాడుతున్నారు.గెలుపు ఓటములు సహజం కార్యకర్తలు నిరాశ పడవలసిన అవసరం లేదు అని ధైర్యాన్ని ఇచ్చారు.చెన్నూర్ లో 1600 కోట్ల రూపాయల పనులను రద్దు చేశారు.. అలాగే మూడు మున్సిపాలిటీలో 100 కోట్ల పనులు నిలిపివేశారు.కేసీఆర్ పరిపాలనలో శత్రువులకు కూడా పని చేసింది మా ప్రభుత్వం అన్నారు.

కుటుంబ పాలన గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉంది అన్నారు వివేక్ ది కుటుంబ పాలన కాదా. అని ప్రశ్నించారు.నేను ఈ మట్టిలో పుట్టిన బిడ్డను నా కుటుంబం మొత్తం సింగరేణి కార్మిక కుటుంబం, నేనుప్రజల నుండి వచ్చిన నాయకుడిని.

కార్పొరేట్ కంపెనీలు, పరిశ్రమలు నాకు లేవు కానీ ప్రజల కష్టాశాఖలలో తోడుంటానాని వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారుకారు గుర్తుకే ఓటేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలి అని కొప్పుల ఈశ్వర్ ప్రజలను కోరారు.

దేశ గౌరవం పెరగాలంటే ప్రధాని మోడీ మళ్లీ గెలవాలి

- ఆయనతోనే భారత్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు మేక్ ఇన్ ఇండియాతో చైనా ఉత్పత్తులకు చెక్ పడింది.
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజెపి అభ్యర్థి పి.భరత్ ప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రపంచస్థాయిలో భారత్ గౌరవం మరింత పెరగాలంటే ప్రధానిగా మోడీ మళ్లీ గెలవాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజెపి అభ్యర్థి పి.భరత్ ప్రసాద్ పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల్లో మోడీ పాలనతోనే దేశానికి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంతో చైనా ఉత్పత్తులకు చెక్ పడిందని, ఇప్పుడు ఆ దేశం పాకిస్తాన్ తో కలిసి బిజెపి గెలవకుండా కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. అంతర్జాతీయ స్థాయిలో అనేక శక్తులు మోడీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు పార్టీలతో దేశంలో ఎన్డీయే కూటమి ఏర్పడిందని, ఇటీవల తమిళనాడులో ప్రాంతీయ పార్టీలను కలిసి మాట్లాడి ఎన్డీయే కూటమిలోకి ఆహ్వానించినట్లు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, అమెరికా లాంటి అగ్రదేశాలు కూడా కష్టం వచ్చినప్పుడు మోడీని సంప్రదిస్తున్నాయన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ మోదీని కలిసి రష్యా %--% ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఏదో రకంగా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచానికి ఒక నాయకుడిగా, దేశానికి ప్రధాని నరేంద్రమోడీ కీలక పాత్ర పోషిస్తున్నారని, గతంలో ఎక్కడా కూడా కనిపించని దేశం మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలను శాసించే స్థాయిలో ఉందని పాక్, చైనా దేశాలు సహించలేకపోతున్నాయన్నారు. మేక్ ఇన్ ఇండియాతో చైనా వెనకబడిపోయిందన్నారు. ఆ కారణంగా చైనా దేశం భారత్ మీద కక్ష గట్టి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీని ఓడించాలని కుట్రలు చేస్తోందన్నారు.మొదటిసారి దేశంలో మార్పు కనిపిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నరేంద్ర మోదీ నాయకత్వంలో మొదటిసారి దేశంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. దేశ అభివృద్ధి, దేశ గౌరవాన్ని వ్యతిరేకించే శక్తుల ఓట్లు ఎక్కువ పోలయ్యే అవకాశం లేకపోలేదన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరు దేశం కోసం, అభివృద్ధి కోసం, దేశ గౌరవం కోసం, ఆధ్యాత్మికం కోసం పోలింగ్ లో పాల్గొనాలని, అయోధ్యలో భవ్యమైన రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ ఆలయం, రాష్ట్రంలో కూడా అనేక దేవాలయాలను అభివృద్ధి చేసుకుంటున్నాయని తెలిపారు. పేదవారి సంక్షేమం కోసం నరేంద్రమోడీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందని, పేదవారి ఇంట్లో టాయిలెట్ల నిర్మాణం నుంచి మొదలు చంద్రయాన్-3 వరకు అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతోందన్నారు. త్రిపుల్ తలాక్ రద్దు చేసి దేశంలోని10 కోట్ల ముస్లిం మహిళలకు విముక్తి కల్పించిదన్నారు. హైదరాబాద్ నుంచి 4 వందే భారత్ రైళ్లను కల్పించారని, సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, చర్లపల్లి రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నాయని, కేంద్రప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి మా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ప్రస్తుతం దేశంలో బిజెపికి 302 స్థానాలు ఉన్నాయని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. దేశంలో గతంలో ఎన్నడూ లేని మెజారిటీని దేశ ప్రజలు మోడీకి ఇవ్వబోతున్నారని, దేశంలో శాంతి భద్రతలు కాపాడటం కోసం, దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం ఆయన నాయకత్వంలో నీతివంతమైన ప్రభుత్వం మళ్లీ రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో మొదలైన ప్రక్షాళన

–ధరావత్ రాజేష్ నాయక్ పాలకుర్తి
నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

పాలకుర్తి మార్చ్ 21(ప్రజా గొంతుక): పాలకుర్తి గడ్డ మీద 40 సంవత్సరాల చరిత్ర తిరగ రాసిన ఘనత ఝాన్సి రెడ్డి కే దక్కుతుంది.గత 40 సంవత్సరాల నుండి గతంలో చెన్నూరు నియోజకవర్గం కావచ్చు తరువాత పాలకుర్తి నియోజకవర్గం కావచ్చు ఎప్పుడు ప్రతిపక్షంలో ఉండే నాయకులకు కార్యకర్తలకు ఝాన్సీ రెడ్డి రూపంలో పాలకుర్తి గడ్డ మీద ఝాన్సి రెడ్డి మరియు యశస్విని రెడ్డి సమ్మక్క సారలమ్మల ఇక్కడ పాతుకుపోయిన దయాకర్ రావును ఓడించి చరిత్రను తిరగ రాశారు....

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ప్రక్షాళన మొదలయింది. పాలకుర్తి కాంగ్రెస్కు పునర్జీవం ఝాన్సి రెడ్డి పోయాబోతున్నరు.కొత్త తరం నాయకత్వాన్ని, యువ నాయకత్వాన్ని,రాబోయే 40 సంవత్సరాల వరకు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతునే విధంగా చదువుకున్న వారిని రాజకీయంగా ప్రోత్సహిస్తున్నారు

.గతంలో నిలకడ లేని దిక్కు మొక్కు లేని కాంగ్రెస్ పార్టీని ఇప్పుడే ఘాడిన పెడుతున్నారు.అన్ని మండలాల్లో లేని కమిటీలను కూడా కొన్ని రోజుల్లోనే వేయబోతున్నరు.కుళ్ళు కుతంత్రలతో కూడిన కోవర్టు రాజకీయాలకు చరమగీతం పడబోతున్నరు.పార్టీ గీత దాటి ఎవరు తప్పు చేసిన వాళ్ళను శిక్షిస్తున్నరు.ఈ పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని నియోజకవర్గాల కంటే భిన్నంగా తీర్చి దిద్దబోతున్నారు.ఇలాంటి నాయకత్వాన్ని మనం సంపూర్ణంగా ప్రోత్సహించాలి, ప్రతి ఒక్కరూ సహకరించాలి.

పార్టీలకు అతీతంగా ఝాన్సి రెడ్డి నాయత్వములో పని చెయ్యడానికి చూస్తాఉన్నారు. ఎంతో మంది పార్టీలో చేరడం కోసం తహతహ లాడుతున్నా ఝాన్సి రెడ్డి ఆచితూచి అడుగులు వేస్తున్నారు.అయిన కొంత మంది ఝాన్సి రెడ్డి మీద కానీ వారు చేసే పని మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు.తస్మాత్ జాగ్రత్త పార్టీ గీత దాటే ఇలాంటి వారిని పార్టీ ఆదేశాల ప్రకారం కచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలమైన మనమందరం వేల కోట్లు సంపదను వదిలేసి, ఎలాంటి స్వార్థం లేకుండా పాలకుర్తి నియోజకవర్గ అభవృద్ధి కోసం వచ్చిన ఝాన్సి రెడ్డి కి అండగా ఉందాం మన పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం.

వరంగల్ పార్లమెంట్ జోనల్ బిజెపి ఎస్టి మోర్చా ఇన్చార్జిగా కొత్త సురేందర్

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 21: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధాని చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలోని 3 పార్లమెంట్ జోన్ వారీగా బిజెపి ఎస్టీ మోర్చా ఎలక్షన్ ఇన్చార్జిలను తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ గారు ప్రకటించడం జరిగింది. బిజెపి ఎస్టీ మోర్చా వరంగల్ జోన్ గా కొత్త సురేందర్ గారిని నియమించడం జరిగింది. బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు . రాష్ట్రంలో ఉన్న పార్లమెంటు సీట్లు మొత్తం భారతీయ జనతా పార్టీ కైవాసం చేసుకునే విధంగా పనిచేయాలని అన్నారు అదేవిధంగా 10 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ గారు చేస్తున్న పనులను పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేరవేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. నాపై నమ్మకంతో వరంగల్ జోనల్ ఇన్చార్జిగా ఎన్నిక చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివ ర్యులు శ్రీ కిషన్ రెడ్డి , బిజెపి ఎస్పీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీ కళ్యాణ్ నాయక్, బిజెపి ములుగు జిల్లా అధ్య క్షులు సిరికొండ బలరాం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియచేసారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగొడు నియోజకవర్గంలో జరిగే వివిధ కార్యక్రమాలలోపాల్గొంటారు.శుక్రవారం నాడు ఉదయం పది గంటలకు నాంపల్లి మండలం తుంగపాడు, గౌరారంలో జరిగే శ్రీ చలిదొన లక్ష్మినరసింహా స్వామి వారి రథోత్సవకార్యక్రమంలోపాల్గొంటారు.ఉదయం 11 గంటలకు గట్టుప్పల మండలం నామాపురం గ్రామంలో జరిగే శ్రీ మహాలక్ష్మీ తల్లి జాతర కార్యక్రమంలోపాల్గొంటారు.మధ్యానం 12 గంటలకు అంగడిపేట బిఅర్సి ఫంక్షన్ హాల్లో జరిగే లెంకలపల్లి అబ్బనగొని దశరథ కుమారుడి నిచ్చితార్థంకార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యానం ఒంటి గంటకు మునుగోడు అర్కే ఫంక్షన్ హాల్ లొ జరిగే గుండ్లోరి గూడెం ఈర్ల సత్తయ్య మనుమరాలు వివాహ కార్యక్రమానికి హాజరౌతారు

వాహనాలు తనకి నిర్వహిస్తుండగా పట్టుబడ్డ పైసలు

ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

ఎలక్షన్ కోడ్ ఉన్నందున డిండి మండల కేంద్రంలో డిండి దేవరకొండ రోడ్డులో వాహనాల చెకింగ్ పాయింట్ వద్ద ఎస్సై రాజు పోలీస్ సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా టి ఆర్ నెంబర్ గల ఎఫ్ జెడ్ టూవీలర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనంలో రెండు లక్షల నల్ల బై నాలుగు వేల రూపాయల నగదు ఉన్నందున వాటికి ఎలాంటి ప్రూఫ్స్ లేకపోవడంతో పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ రాజు తెలిపారు,ఎలక్షన్ కోడ్ ఉన్నందున 50 వేల రూపాయల కన్నా ఎక్కువగా తీసుకువెళ్తే వాటికి తప్పకుండా ప్రూఫ్స్ ఉండాలని తెలిపారు. పట్టు పడ్డ టు వీలర్ వాహనదారులను విచారణ చేపట్టగా చందంపేట నుండి ఉప్పునుంతలకు వెళ్తున్నామని తెలిపారు.

రామాజీపేట పాల కేంద్రం లో రైతు అవగాహన సదస్సు

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్

కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో రాయికల్ మండలం రామాజిపేట లో పాడి రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు డెయిరీ వైద్యాధికారి రంజిత్ కుమార్ జగిత్యాల మేనేజర్ రవీందర్ రావు ఈ సదస్సు లో వారు మాట్లాడుతూ పాడి రైతులు పశు వుల ఆరోగ్యం పట్ల పాల దిగుబడి ఆహారం పరిశుభ్రత అంశాల మీద అవగాహన కల్పించారు పాడి రైతులు పాలు పితికే వ్యక్తి ఏ విధంగా పితకాలి వ్యక్తి పాటించే పరిసరాలు పరిశుభ్రత దూడల పట్ల పాలు, వాటికి వచ్చే వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు వాటికి అవసరమయిన అంశాల పైన అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంబల్ల రాజారెడ్డి జగిత్యాల వైద్య సూపర్ వైజర్ రాములు గ్రామ పాడి రైతులు వినియోగ దారులు సూపర్ వైజర్ రాజేష్ కార్యదర్శి సుధాకర్ నితిన్ తదితరులు పాల్గొన్నారు..

ములుగు బిట్స్ హైస్కూల్లో అంతర్జాతీయ అటవీ దినోత్సవ వేడుకలు:: ప్రిన్సిపాల్ కె .రజనీకాంత్

BALAJI INTEGRATED
TEACHING HIGH SCHOOL
MULUGU
BALAJI INTEGRATED
TEACHING HIGH SCHOOL
MULUGU

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి:
కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 21: ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ హైస్కూల్లో అంతర్జాతీయ అటవీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య ముఖ్యఅతిథిగా ములుగు పస్రా రేంజ్ ఆఫీసర్ మాధవి హాజరయ్యారు. సందర్భంగా మాట్లాడుతూ అటవీ సంపద,పర్యావరణం పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు "అడవుల పరిరక్షణపై విద్యార్థుల పాత్ర" విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వ హించారు. ఈ పోటీలో మొదటి బహుమతి కొలగాని ప్రణీత,రెండవ బహుమతి పి .గమన స్వేచ్ఛ గెలు పొందారు.గ్లోబల్ వార్మింగ్ అడవుల పరిరక్షణపై నిర్వహించిన వకృత్వ పోటీలో మొదటి బహుమతి పి .మనోజ్ కుమార్,సాహజ్ రెండవ బహుమతి గెలుపొందారు. పాఠశాల ప్రినిపాల్ కె.రజనీ కాంత్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో సహజ వనరులు తరిగిపోవడం వల్ల ప్రకృతిలో అసమతుల్యత ఏర్పడి మానవ జీవన విధానం ప్రమాదంలో పడే అవకాశం ఉంది కాబట్టి సహజ వనరులను పెంచుకోవడానికి అధికశాతం మొక్కలు పెంచాలన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి తన పుట్టినరోజు ఒక మొక్క నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు నవీన్,శోభన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందుర్తి అంగన్వాడీలో పోషణ పక్షం కార్యక్రమం

ప్రజా గొంతుక / మద్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మేటి చందాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇందుర్తి అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యత, రెండు సంవత్సరల లోపు పిల్లలకి ఇవ్వాల్సిన పౌష్టికాహారం పై అవగాహన, పూర్వ ప్రాథమిక విద్య యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. అనంతరం తల్లులందరి చేత పోషణ పక్షం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, అంగన్వాడీ టీచర్లు అనంతలక్ష్మి, పద్మ ఆయాలు,ఆశ,తల్లులు మరియు మహిళలు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన...

- ఎమ్మెల్యే విజయ రమణారావు

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ముద్దసాని వెంకటసాయి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు రమేష్ సరిత మొ%శీ%డమ్మ కుమారస్వామి క్రాంతి వారి కుటుంబ సభ్యులను అలాగే ఇందుర్తి శంకరమ్మ కుటుంబ సభ్యులు కుమారుడు రామచంద్రం , శంకరయ్య వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యం చెప్పినారు వారి వెంట బోడకుంట శంకర్ తీర్థాల వీరయ్య గడి గోప్పుల సంతోష్ గడి గోప్పుల నరేష్ నాగవల్లి జగదీశ్వర్ తాళ్లపల్లి సునీల్ అసంశెట్టి నాగేష్ చింతం రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి... !

వారిపై ఆరోపణలను ,అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం



ఎవరికైనా ఆపదా ఉందంటే సహాయం అందించడం, విద్యార్థుల చదువుల కోసం సొంత భూమిని ఇచ్చిన దాన కర్ణుడు కొమ్ముర్ ప్రతాపరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో గతంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో తన స్వంత ఖర్చుతో రిజర్వాయర్ ఏర్పాటు కోసం ప్లానింగ్ చేయించారని,నర్మెట్ట విద్యార్థుల కోసం పాఠశాల భవనాన్ని నిర్మించడం కోసం స్థలాన్ని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని, అన్నారు .గెలిచినా ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉండే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పైన గాంధీభవన్లో కొందరు వ్యక్తులు స్వార్థపూరిత రాజకీయాల్లో భాగంగా కంప్లీట్ చేయడం వారి వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. తాను తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ఎంతోమందిని ఆదుకున్న వ్యక్తి అని, అలాంటి వారిపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదు అని వారి ఆరోపణలు ఖండిస్తున్నట్లుగా తెలియజేశారు.

విద్య జీవితానికి వెలుగునిస్తుంది : కోట్ల సంధ్య జగన్ మోహన్

ప్రజాగొంతుక //ప్రతినిధి// మహేశ్వరం// మార్చి 21 (చిక్కిరి శ్రీకాంత్)

అమంగల్ మండలం శెట్టిపల్లి గ్రామంవచ్చే నెలలో జరగబోయే పరీక్షల సందర్భంగా స్వగ్రామం శెట్టిపల్లి లో ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థులకు ఈరోజు పరీక్ష ప్యాడ్ లు మరిరు పెన్నులు బాక్సలు పంపిణి చేయడం జరిగింది. మాజీ సర్పంచ్ కోట్ల జగన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులకు మరియు పాఠశాలకు తమ వంతు సహకారం కచ్చితంగా ఉంటుంది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులులకు మరియు అధ్యాపకులకు తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామస్థులు వెంకటయ్య, చంద్ర మౌళి, రాములు గౌడ్, యాదయ్య, కేశయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మిక తనిఖీ చేసిన

ములుగు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. శ్రీజ.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 21 : గురువారం వాజేడు మండలం కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో నిర్వహించు సేవలపై డాక్టర్ మహేందర్ వైద్యాధికారిని అడిగి తెలుసు కున్నారు. ప్రసూతి గదిని అందులో అత్యవసర మందుల నిలువలను లభ్యంగా ఉన్నాయా పరిశీలించారు. తదుపరి ఫిమేల్ వార్డును సందర్శిచి, రోగులు అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న వారితో ఆసుపత్రిలో అంది స్తున్న సేవల గురించి ఆరా తీశారు.ఈ సమయంలో ఒక గర్భిణీ స్త్రీ కూడా కాన్పు కొరకు వార్డులో చికిత్సలో ఉన్నారు. అనంతరము ఫార్మసీ స్టోర్ ను సందర్శించి, ఫార్మసీలో మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, అత్యవసరమైన డ్రగ్స్ ను సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుండి సమకూర్చుకోవాలని , మందుల కొరత రాకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాస్ కాపీ జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు, నిరంతరం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటు చేయాలనీ, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించా రు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సూపర్వైజర్ కోటిరెడ్డి,ఫార్మసిస్ట్ మనీషా, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ రజిని వైద్య సిబ్బంది ఉన్నారు.

పాలకుర్తి అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న నియోజకవర్గఎమ్మెల్యే యశస్విని రెడ్డి

-ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి మార్చ్ 21(ప్రజా గొంతుక)

పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ మరియు పాలకుర్తి మండల ఇంచార్జ్ తిరుపతి రెడ్డి తో కలిసి పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్ అన్ని గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ముఖ్య యువజన కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాస్ హరీష్ గౌడ్ మాట్లాడుతూ

పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరింది అంటే, పాలకుర్తి ప్రాంత ప్రజలకు పట్టిన పీడ విరగడయింది అంటే,నయవంచకుడు, మోసగాడు,దగాకోరు , దయాకర్ రావు చీడ- పీడ విరగడ అయింది అంటే దానికి కారణం మన ప్రియతమ నాయకురాలు పేద ప్రజల ఆశాజ్యోతి ప్రజాసేవే ప్రాణంగా ప్రజా శ్రేయసే అంతిమ లక్ష్యంగా పెట్టుకొని మనకోసం మన పాలకుర్తి ప్రాంత ప్రజల కోసం ఈ పేదల కోసం తన విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని మన మధ్యలోకి వచ్చిన మన నియోజకవర్గ వాస్తవ్యురాలు,స్థానికురాలు మన జాన్సమ్మ అని కొనియాడారు

పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి నూతన వైభవం తీసుకొచ్చేందుకు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరిపించడం కోసం పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఝాన్సీ రెడ్డి కి ప్రతి యువజన కాంగ్రెస్ నాయకుడు అండగా ఉండాలని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.పార్టీ నియమాలకు పార్టీ పెద్దలకు కట్టుబడి ఉండాలని సూచించారు.

రాబోయే ఎంపీ ఎలక్షన్లో పార్టీ గెలుపు కోసం ప్రతి యువజన నాయకుడు ముందుండి పోరాడాలని,రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించి శాసన సభ్యురాలు యశస్వి రెడ్డి కి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి కి కానుక ఇవ్వాలని సూచించారు యుద్ధంలో సైనికుని లాగా ప్రతి యువజన కాంగ్రెస్ నాయకుడు ఒక సైనికుని లాగా పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోన మహేందర్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బక్క రాజు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు,లావుడియా భాస్కర్ మండల యువజన నాయకులు కమ్మగాని శ్రావణ్,బత్తిని అశోక్, కోల వేణు,మూస్కు అనిల్, కమ్మగాని శోభన్ బాబు అన్ని గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కార్డు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి :

మంథని కార్మికులు లేబర్ కార్డు పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగ చేసుకోవాలని సహాయ కార్మిక శాఖ అధికారి హేమలత బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లేబర్ కార్డు జారీ విషయంలో కార్మిక శాఖలో అవినీతి జరిగేందుకు ఆస్కారం లేదని ఆమె తెలిపారు. మంథని కార్యాలయ పరిధిలో భవన నిర్మాణ, ఇతర కార్మికులకు దరఖాస్తు చేసుకునేందు సంక్షేమ పథకాల దరఖాస్తులు అన్నీ కేవలం మీ-సేవ ద్వారా మాత్రమే అమలు చేస్తున్నారని, ఎలాంటి మధ్యవర్తిత్వం ద్వారా దరఖాస్తు ప్రక్రియలు జరగవని ప్రజలు గమనించగలరని ఆమె కోరారు. మీసేవ ద్వారా నమోదు చేసుకొని అనంతరం అర్హులైన వారు నేరుగా మంథని సహాయ కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, దళారులను ఆశ్రయించకుండా దరఖాస్తు పత్రాలను కార్యాలయంలో ఇవ్వగలరని ఆమె సూచించారు. మంథని సహాయ కార్మిక శాఖ కార్యాలయం పరిధిలో దళారీ వ్యవస్థ లేదని ప్రజలు గమనించగలరని ఆమె కోరారు. భవన నిర్మాణ కార్మికులు నూతన దరఖాస్తు చేసుకునేందుకు రూ.110 ఫీజు మీ సేవలో చెల్లించి నమోదు కాగలరని ఆమసూచించారు. నమోదు కాబడినటువంటి కార్మికులు ఐదు సంవత్సరాలు దాటకుండా నమోదును పునరుద్ధరించుకోగలరని ఆమె వివరించారు.

హెచ్ఎం కి ఘనంగా సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చిన్న మిడిసిలేరు ఎం.పీ.పీ ఎస్ పాఠశాలలో హెచ్.ఎం గా పనిచేస్తున్న బి. శ్రీనివాసరావు 2011 నుంచి 2024 వరకు చిన్న మిడిసిలేరు పాఠశాలలో పిల్లలకు ఉత్తమ బోధన అందించినందుకు గాను చిన్న మెడిసి లేరు యూత్ లీడర్ పృథ్వి వారి సేవలను కొనియాడి వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హెచ్.ఎం. మంజుల ప్రైమరీ హెచ్.ఎం. ఎడమ రాజు, ఎం.పి.టి.సి శోభారాణి గ్రామ పెద్దలు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టో కు మేధావులు సూచనలు ఇవ్వండి

-బిజెపి మేనిఫెస్టో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి.

ప్రజా గొంతుక గద్వాల టౌన్…………….

జోగులాంబ గద్వాల జిల్లా మేధావులకు, విద్యావేత్తలకు, రైతులకు, విద్యార్థులకు, కార్మికులకు, కర్షకులకు బిజెపి మేనిఫెస్టోకు సూచనలు, సలహాలు ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కోరారు.

భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రజల నుండి మేనిఫెస్టో కోసం అభిప్రాయ సేకరణ జరుగుతుందని,కావున గద్వాల నుండి మేధావుల వర్గం బిజెపి పార్టీ మేనిఫెస్టో కు సూచన సలహాలు మీరు ఇవ్వాలని అన్నారు. దానికి సంబంధించిన కరపత్రాలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.మన దేశ అభివృద్ధి కోసం అభిప్రాయాలు, మన రాష్ట్ర, మన ప్రాంత అభివృద్ధి సూచన సలహాలు ఇవ్వాలని అన్నారు. మీకు ఇచ్చిన కరపత్రం పై మీ అభిప్రాయాలు తెలిపి మీ పేరు ,మొబైల్ నంబర్ ,చిరునామా వ్రాసి ఇవ్వగలరని కోరుతున్నాం అని ఆయన తెలియజేశారు. గద్వాల కు సంబంధించిన కరపత్రాలు కె .అనిల్ కుమార్ ఫోన్ నంబర్ 8639415779, అల్లంపూర్ సంబంధించిన కరపత్రాలు ఈశ్వర్ ఫోన్ నంబర్ 8179543501 , వీరికి ఈనెల 25 తేదీ లోపు ఫాం ని నింపి బాక్సులో వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దాస్ , బిజెపి నాయకులు అనిల్ కుమార్,చేను గోని పల్లి శ్రీను , నాగర్ కర్నూలు విష్ణు, శ్రీకాంత్ ఉన్నారు.

హస్తంలో సీటు పాట్లు..

వరంగల్ ఎంపీ టికెట్‌కు పోటాపోటీ
ఎవరికివారే అధిష్టానంతో మంతనాలు
'నాకే పక్కా' అంటున్న ఏడుగురు..
వర్గాలుగా విడిపోయి ఏఐసీసీ స్థాయిలో ప్రయత్నాలు
ప్రకటన ఆలస్యమైన కొద్దీ పెరుగుతున్న ఆశావహులు
రెండో జాబితాలోనూ లేని వరంగల్ పేరు

వరంగల్, మార్చి 21

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని తేల్చడం కాంగ్రెస్‌కు కత్తిమీద సాములా మారింది. ఇక్కడ ఏకంగా ఏడుగురు పోటీ పడుతుండడం ఆ పార్టీకి తలబొప్పికట్టిస్తోంది. అభ్యర్థి ప్రకటన ఆలస్యమైన కొద్దీ ఆశావహులు పెరుగుతుండగా ఎవరికివారే ఏఐసీసీ స్థాయిలో మంతనాలు జరుపుతుండడం కార్యకర్తలను అయోమయంలో పడేస్తున్నది. “టికెట్ నాకంటే.. నాకు' అనే ధీమా పోటీదారులందరిలోనూ కనిపిస్తుండగా, ఆ పార్టీ గురువారం విడుదల చేసిన రెండో జాబితాలోనూ వరంగల్ పేరు లేకపోవడం మరింత ఉత్కంఠ రేపుతున్నది.

కాంగ్రెస్‌లో వరంగల్ లోక్‌సభ టికెట్ పంచాయితీ తెగడంలేదు. ఎన్నికలు సమీపిస్తున్నా ఆ పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదు. ఆలస్యమవుతున్న కొద్దీ పార్టీలో పంచాయితీలు పెరుగుతున్నాయి. అధికార పార్టీ కాబట్టి అనుకూలత ఉంటుందనే ఉద్దేశంతో ఎక్కువ మంది నేతలు టికెట్ ఆశిస్తున్నారు. అధిష్టానం వద్ద ఎవరికి వారు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కాగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన ఇప్పట్లో ఉండబోదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ సమయం దగ్గర పడ్డప్పుడే ప్రకటిస్తారని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న రానుండగా వరంగల్ స్థానంపై ఇప్పటికే ఏడుగురు నేతలు ధీమాతో ఉన్నారు. టిక్కెట్ కచ్చితంగా తనకే వస్తుందని ఎవరికివారు భావిస్తున్నారు. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నవారిలో సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, శనిగపురం ఇందిర, దొమ్మాటి సాంబయ్య, రామగల్ల పరమేశ్వర్, బక్క జడ్సన్, జన్ను పరంజ్యోతి, నమిండ్ల శ్రీనివాస్ ఉన్నా రు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మంత్రి అండదండలతో ఎవరికి వారు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో ఇతర నేతలకు రాకుండా చేస్తున్నారు. ఈ పరిణామాలతో నాయకులు, కార్యకర్తలు ఆయోమయానికి లోనవుతున్నారు.

కాంగ్రెస్ తరఫున 2019 ఎన్నికల్లో పోటీ చేసిన దొమ్మాటి సాంబయ్య టికెట్‌పై ధీమాతో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. సాంబయ్య గత ఎన్నికల్లో పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో సాంబయ్యకు 2,62,200 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు పోటీ చేసిన తనకు ఇప్పుడు అవకాశం వస్తుందని భరోసాతో ఉన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శనిగపురం ఇందిర వరంగల్ ఎంపీ సీటు కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. లోక్‌సభ సీట్లలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్, బీజేపీ రెండు స్థానాలను మహిళలకు ఇచ్చాయని, కాంగ్రెస్ సైతం ఇదే తరహాలో తనకు అవకాశం ఇస్తుందని ఇందిర ఆశాభావంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్నం సునీతామహేందర్‌రెడ్డి పేరును మల్కాజ్‌గిరి, చేవెళ్ల సీట్లలో ఒకదానికి అభ్యర్థిగా పరిశీలిస్తున్నది. మరో సీటును మహిళకు కేటాయించే అవకాశం ఉన్నదని ఇందిర ధీమాతో ఉన్నారు.

వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. టికెట్ హామీతోనే ఆయన హస్తం పార్టీలో చేరినట్లు పసునూరి సన్నిహితులు చెబుతున్నారు. ఆయన బీఆర్ఎస్ తరఫున రెండుసార్లు గెలిచారు. 2015 ఉప ఎన్నికలో 4,59,233 ఓట్ల రికార్డు మెజారిటీతో విజయం సాధించారు. 2019 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా 3,50,298 ఓట్ల మెజారిటీతో గెలిచారు. వరుసగా రెండుసార్లు గెలిచిన నేపథ్యం ఉండడం, సిట్టింగ్ ఎంపీగా అధికార పార్టీలో చేరడంతో ఈసారి తనకు అవకాశం వస్తుందని దయాకర్ ఆశాభావంతో ఉన్నారు.

వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ టికెట్‌ను రామగళ్ల పరమేశ్వర్ సైతం ఈ సారి ఆశిస్తున్నారు. 2009లో బీఆర్ఎస్ తరఫున, 2014లో బీజేపీ తరఫున పోటీ చేసిన ఆయన, రెండు ఎన్నికల సానుభూతితో కాంగ్రెస్ పార్టీ ఈసారి తనకు అవకాశం ఇస్తుందని భావిస్తున్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బక్క జడ్సన్ తన విధేయతను కాంగ్రెస్ అధిష్టానం గుర్తిస్తుందని, ఈసారి తనకే టిక్కెట్ వస్తుందని ఆశాభావంతో ఉన్నారు. వర్ధన్నపేట అసెంబ్లీ టికెట్‌ను వదులుకున్న తనకు వరంగల్ లోక్‌సభ టికెట్ వస్తుందని నమిండ్ల శ్రీనివాస్ ధీమాతో ఉన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన జన్ను పరంజ్యోతి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మంత్రి అండదండలతో కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్

ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ఇప్పటి వరకూ తొమ్మిదిసార్లు కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు సమన్లు జారీ చేసినా ఆయన హాజరు కాలేదు. ఒక కుంభకోణం కేసులో సీఎం పదవిలో ఉండగానే ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన తొలి రాజకీయ నేత అరవింద్ కేజ్రీవాల్ కావడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఈ కేసులో ఇది నాలుగో అరెస్ట్.

ఈ కేసులో ఇప్పటి వరకూ ఆప్ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, తదితరులను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ ను రెండున్నర గంటల పాటు ఆయన నివాసంలోనే ఈడీ అధికారులు ప్రశ్నించారు. కాగా, ఆయన జైలు నుంచి ఢిల్లీ ప్రభుత్వాన్ని నడుపుతారని ఢిల్లీ మంత్రి అతిషి చెప్పారు. కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసినందున స్థానిక న్యాయస్థానం ముందు హాజరు పరిచి రాత్రికి ఈడీ కార్యాలయానికి ఆయనను తరలించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను ఈడీ అధికారులు అరెస్ట్ చేసినా ఇప్పటి వరకూ ఎటువంటి ఆధారాలు లభించలేదని ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయల్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో 600 మందికి పైగా అరెస్ట్ చేశారన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముంగిట కేజ్రీవాల్ గొంతు నొక్కివేయడానికే ఆయనను అరెస్ట్ చేయాలని చూస్తున్నారని అన్నారు.

జూన్‌లో యూనివర్శిటీలకు కొత్త వీసీలు!

హైదరాబాద్, రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోని పది యూనివర్శిటీలకు కొత్త వీసీలు జూన్‌లో రానున్నారు. మే నెల 24తో ప్రస్తుత యూనివర్శిటీ వీసీల పదవీ కాలం ముగియనుంది. ఎన్నికల కోడ్ రావడంతో కొత్త వీసీల నియామకాల ప్రక్రియ కాస్త ఆలస్యమయ్యేలా కనబడుతోంది. ప్రభుత్వం మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకొని వీసీల నియామక ప్రక్రియను చేపట్టాలని యోచిస్తోంది.

ఎన్నికల సంఘం అనుమతినిస్తేగానీ మే 24వ తేదీకి ముందే నియామక ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. ఒకవేళ వీసీల నియామక ప్రక్రియ మాత్రం ఆలస్యమైతే కొత్త వీసీలు వచ్చే వరకూ ఇంఛార్జీలను నియమించాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న యూనివర్శిటీ వీసీలు మాత్రం తమనే ఇంకా కొన్ని నెలలు కొనసాగించాలని ప్రభుత్వ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలుస్తోంది.

కొత్త వీసీల నియామకాల కోసం ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన పూర్తయింది. రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోని పది వర్శిటీలకు కొత్త వీసీల నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను కూడా ఇప్పటికే స్వీకరించింది. అన్ని వర్శిటీలకు కలిపి మొత్తం 1500 వరకు దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను పరిశీలించి ఓ జాబితాను కూడా అధికారులు రూపిందించారు.

ఈ జాబితాను సెర్చ్ కమిటీ పరిశీలించి అర్హుల పేర్లను సిఫార్సు చేయాల్సి ఉంటుంది. అయితే ఈసీ కమిటీల గడువు ముగియడంతో కొత్త ఈసీలను నియమించి ఆతర్వాత సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ క్రమంలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో వీసీల నియామకం జరపాలంటే ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకోవడం లేదా కోడ్ ముగిసిన తర్వాతే ప్రక్రియను చేపట్టాల్సి ఉంది. ఇదంతా ముగిసేసి వర్శిటీలకు కొత్త వీసీలు రావాలంటే జూన్ లేదా జూలై మొదటి వారం వరకు ఆగాల్సిందే.

వైసీపీ మేనిఫెస్టోకు ముహూర్తం ఫిక్స్..

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మే 13న లోక్సభ ఎన్నికలు జరుగనున్నాయి.. కాగా, ఇప్పటికే ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోలపై దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఓ అడుగు ముందుకేసి వైసీపీ మేనిఫెస్టో తేదీని ఖరారు చేశారు. ఉగాది రోజున (ఏప్రిల్ 9న) వైసీపీ ఎన్నికల ఫెనిఫెస్టోను రిలీజ్ చేయనున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి వెల్లడించారు.తెలుగుదేశం పార్టీ ఇప్పటికే 6 హామీలు అంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం ప్రారంభించింది. వైసీపీ మేనిఫెస్టోలో ఎలాంటి అంశాలు ఉండబోతున్నాయోనని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసారి కూడా ప్రజల సంక్షేమంపై హామీలు ఇచ్చారా.. లేక అభివృద్ధి, రాజధాని అంశాలను కూడా మేనిఫెస్టోలో చేర్చారా అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎదురు చూస్తున్నారు